జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 19 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 103 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 25:00:48 వరకు నక్షత్రంఉత్తరాభాద్ర - 09:22:30 వరకు కరణంవణిజ - 13:55:11 వరకు, విష్టి - 25:00:48 వరకు పక్షంకృష్ణ యోగంఆయుష్మాన్ - 06:29:28 వరకు, సౌభాగ్య - 28:02:32 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హర్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

**ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదన్న కేంద్రం**

న్యూఢిల్లీ,జూన్18(ప్రజాజ్యోతి): అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా

మిగతా1 2లో..

## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

**అందులో 5 ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్**

**కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు**

హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా

మిగతా 2లో..

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

**పేదల జోలికి వెళ్లకుండా.. కబ్జాదారుల భరతం పడుతోంది**

- హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం
- ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది
- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో మూసీ ప్రక్షాళన చేసి తీరతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు అడ్డం వచ్చినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సబర్మతి, గంగా నది కంటే అత్యంత సుందరంగా మూసీ నదిని తీర్చిదిద్దుతామని తేల్చి చెప్పారు. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వన మహోత్సవాన్ని మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం రిజర్వ్ ఫారెస్టులో 17.84 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, హైదరాబాద్ గ్రీన్ మెట్రో పోలీస్ ప్రారంభించారు.**



రంగారెడ్డి,జూన్18(ప్రజాజ్యోతి): ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2లో..

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

- నేడు ఎల్‌బి స్టేడియంలో విద్యార్థులతో ప్రమాణం
- పాల్గొననున్న సిఎం రేవంత్, గవర్నర్ శుక్లా

హైదరాబాద్,జూన్ 18 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యా వాతావరణం , మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉందని మరోసారి చాటిచెబుతూ, జూన్ 19న శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో రాష్ట్ర స్థాయి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి గారు రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు 'విద్యార్థి హక్కుల కిట్లు' పంపిణీ చేయనున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం, వసతి సదుపాయాల కల్పనలో భాగంగా 20రకాల వస్తువులతో కిట్లు అందజేస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలలను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 2లో..

## నీట్ రీటెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

**వందతులను నమ్మొద్దని విద్యార్థులకు వినతి**

**21న రీ టెస్టు కోసం ఏర్పాట్లు పూర్తి: ఎన్‌టిఎ**

న్యూఢిల్లీ,జూన్18(ప్రజాజ్యోతి): నీట్-యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఎన్‌టిఎ తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది.

మిగతా 2లో..

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

**పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు**

**పిటిషన్‌పై సుప్రీం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**



న్యూఢిల్లీ,జూన్18(ప్రజాజ్యోతి): ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్ కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్ ను విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు

మిగతా 2లో..




# 30న రైతు భరోసా

- వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం
- 30న రైతు భరోసా నిధులు విడుదలకు సంసిద్ధం
- మధిర వేదికగా సిఎం చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై సుధీర్ఘ చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ అనధికార సమావేశంలో రైతు భరోసా సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం సాగుకు రైతు భరోసాను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 30 నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ నెల 30న మధిరలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.**

హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన

మిగతా 2లో..

## యూరియా యాప్ తొలగించాల్సిందే

**బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు

మిగతా 12లో..



## 11శాతం ఫిట్‌మెంట్

**ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త**

**11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం**

**జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం**



హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా

మిగతా 12లో..

### రామగుండం ఎరువులు

## మనకే కేటాయించాలి

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళతాం
- ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం
- రైతులకు ఎల్‌ఐసికి బీమా మొత్తం చెల్లింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



హైదరాబాద్,జూన్ 18 (ప్రజాజ్యోతి): రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యూరియా సరఫరా ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి తప్పుకుంటుందని మంత్రి తుమ్మల

మిగతా 12లో..

# సంపాదకీయం

## విద్యారంగంలో మార్పులు కావాలి !

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగనే చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే ఓ ఐదేళ్లలో గణనీయమైన మార్పులు తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి వరకు ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం అందితే ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్టళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమనాతలు పెరిగాయి. ఇదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న సిఎం రేవంత్ ఓ మంచి అడుగు వేశారనే చెప్పాలి. అయితే ఇదొక్కటే సరిపోదు. రేవంత్ రెడ్డి పదవీ కాలంలో రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇంకా రెండేళ్ల పదవీకాలం మాత్రమే ఉంది. కనీసం ఉన్న స్కూళ్లనయినా బాగుచేసి, హాస్టళ్లను స్కూళ్లకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. కెసిఆర్ హయాంలో కెజి టూ పిజి అని ప్రగల్భాలు పలికారు. కానీ దానిని ఏనాడు పట్టాలకు ఎక్కించలేక పోయారు. ఆనాడే చేసివుంటే పదేళ్లలతో తెలంగాణ విద్యావ్యవస్థ రూపురేఖలు మారి ఉండేవి. ఇప్పటికైనా కామన్ విద్యావిధానం తీసుకుని రావాలి. అందరికీ ఒకేచోట విద్యను తీసుకుని వస్తే ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ కూడా తగ్గుంది. గ్రామాల్లో కూడా సామాన్య జనం నేటికీ అప్పులు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని తక్షణం నిరోధించాలి. ఈ దోపిడీని అరికట్టాలి. స్కూళ్లను అభివృద్ధి చేయడం వల్ల సమాజాంలో కులాల మధ్య అంతరాన్ని తొలగించడంతో పాటు, కుటుంబాల ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దవచ్చు. ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చు. అలాగే ఏకీకృత విద్యకు కృషి చేయాలి. విద్యా వివక్షను రూపుమాపాలంటే కామన్ స్కూల్ విధానం వెంటనే అమలు చేయాల్సి ఉంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్‌ను సిఎం తప్పనిసరిగా అమలు చేయగలిగితే అతిపెద్ద విజయం సాధించినట్లుగా చెప్పవచ్చు. అలా కాకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా లాభం ఉండదు. ఎంతగా డబ్బులు ఖర్చు చేసినా అత్యధిక విద్యార్థులున్న ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించకుండా, ప్రభుత్వ బడులను సంస్కరించకుండా ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించలేం. ప్రభుత్వ బడికి గతంలో ఉన్న ఇమేజ్ తీసుకుని రావాలంటే ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్న భరోసా కల్పించాలి. అందుకు గట్టి కృషి చేయాలి. నాణ్యమైన ఉచిత విద్య ప్రభుత్వ బడిలో దొరుకుతుందనే గట్టి నమ్మకం మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలలో నమోదు పెంచుతుంది. కాబట్టి పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రామాల వారీగా ఏకీకృత కామన్ పాఠశాల వ్యవస్థకు రూపకల్పన చేయాలి. అంతేగాక ఇబ్బడి ముబ్బడిగా కనీస వసతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను నిషేధించాలి. లేదా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇలా చేయగలిగితే సిఎం రేవంత్ ర ఎడ్డి ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతరాలు లేని శాస్త్రీయ విద్య అందరికీ అందుబాటులోకి వస్తుంది. కామన్ స్కూల్ విధానం మాత్రమే ప్రజలకు ఏకైక విద్యా ప్రత్యామ్నాయంగా గుర్తించి ముందుకు సాగేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం దోహదపడుతుంది. గ్రామాల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఒకే స్కూల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. తెలుగు మీడియం అయినా ఆంగ్లబోధనను కూడా తప్పనిసరి చేయాలి. స్పోకెన్ ఇంగ్లీష్‌తో దీన్ని అధిగమించవచ్చు. ఇప్పుడు విద్యారంగానికి ఖర్చు చేస్తున్న నిధులతోనే ఏకీకృత విద్యను అందుబాటులోకి తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అందరి పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునే ఏకీకృత విధానం అమలు కావాలి. అక్కడే విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ మొదలు, మధ్యాహ్న భోజనం అందించాలి. ఇంటి నుంచి పిల్లలు స్కూలుకు వచ్చేలా అవసరమైతే ట్రాన్స్‌పోర్టు కూడా ఏర్పాటు చేయాలి. ఇది కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థకు పునాది వేయగలదు. ఒక మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లాంటి స్కూల్ ఉంటే ఆ చుట్టుపక్కల విద్యార్థులంతా స్కూల్ బస్సుల్లో వచ్చి పోయేలా సౌకర్యాలు కల్పించాలి. దీనివల్ల పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే పెరగగలరు. హాస్టళ్లలో పడి బాల్యం కోల్పోకుండా చూడగలం. తల్లిదండ్రుల అజమాయిషీలో వారికి ఖర్చు లేకుండా అంతా ప్రభుత్వ కనుసన్నల్లో విద్యను నేర్చుకోగలరు. ఇలా కిలోమీటరు నుంచి ఐదు కిలోమీటలర్ పరిధి వరకు పిల్లలకు స్కూలును అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా సంక్షేమ హాస్టళ్ల బాధ తప్పుతుంది. ఇకపోతే ప్రత్యేక అవసరాలు గల మూగ, బధిర, అంధ బాలలకు మాత్రం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా మాత్రం హాస్టళ్లను కొనసాగించాలి. మానసిక ఎదుగుదల లేని పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా గుర్తించినా, వారిని తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణ కిందనే ఉంచి, పాఠశాలల వసతులను కల్పించాలి. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో సైతం ఏకీకృత పాఠశాల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే విస్తృతంగా అభివృద్ధి చెందింది. మన దేశంలో నియంత్రణ, నియమాలు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల వ్యవస్థను అనుమతించడం వల్ల విద్యావ్యవస్థ వెర్రితలలు వేసింది. అవసరాలకు మించి ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ దెబ్బ తింటోంది. తెలంగాణలో ఇప్పటికే నాలుగు వేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు. 19లక్షల విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతుంటే, 36లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మనకు ఇంగ్లీష్ లేనిదే ముద్ద దిగదు. సామాన్యులు కూడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరకు లేకుండా దూసుకు పోగలరు. ఇవన్నీ గమనించి విద్యారంగాన్ని పటిష్టం చేసే చర్యలకు అడుగులు వేస్తే విద్యారంగంలో విప్లవం సాధించగలం.

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉ డాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల పక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

సంకల్పానికి అనుగుణంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా విద్యార్థులతో కలిసి 'మాదకద్రవ్య రహిత పాఠశాలలు / కళాశాలలు' లక్ష్యంతో సామూహిక ప్రతిజ్ఞ చేయిస్తారు. ఈ ప్రతిజ్ఞ ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడం, నివారణ చర్యలను బలోపేతం చేయడం, విద్యాసంస్థల్లో సురక్షితమైన, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం. కార్యక్రమం లో దాదాపు 15వేల మంది విద్యార్థులు పాల్గొంటారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వివిధ సంక్షేమ శాఖలు, విద్యా శాఖ సంబంధిత అధికారులకు కార్యక్రమ నిర్వహణకు అవసరమైన బాధ్యతలు కేటాయించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం, మాదకద్రవ్యాల నిర్మూలన, విద్యా రంగ బలోపేతానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

# 30న రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి..

పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ- జీ ఆర్ఏఎం జీ పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.




# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా



మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు.
ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.



## రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

మొదటిపేజీ తరువాయి..

ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

## హర్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేసింది.
పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

## నీట్ రీటెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు.. పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా పక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించింది.పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే సిద్ధమయ్యారు.. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది.

## నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

### ఉద్యోగాల పేరుతో ఆశపెట్టి చేతులెత్తారు

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

వరంగల్,జూన్18(ప్రజాజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి, నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన యాపస్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గండ్ర రమణా రెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో కలిపి లక్షా 67 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పరోక్షంగా ప్రయివేటు రంగంలో స్వాతంత్య భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగాలు కల్పించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రయివేటు కంపెనీలు తరలి వెళ్లే పరిస్థితి వచ్చి ఎక్కడా ఉద్యోగ కల్పన జరగకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రతి రెండేళ్లకోసారి పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసుకోవడం



బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక అనవాయితీగా ఉండేది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. విద్యారంగాన్ని సైతం నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. ఇప్పటి వరకు ఏ ఒక్క యూనివర్సిటీలో కూడా అధ్యాపక పోస్ట్ లు భర్తీ చేయడం లేదు. ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అని నోటికొచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్లేట్ పిరాయించారని మండిపడ్డారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఉన్నత విద్యావంతుడు నిరుద్యోగ యువత సమస్యలు నిత్యం వారు పడే కష్టాలు చూసే వ్యక్తి కాబట్టి మీ అందరి కోసం యాప్ ను రూపొందించిన ఉచితంగా మీకు అందించడం నిజంగా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్, ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ ఉన్నారు.

**CHANGE OF NAME**

I, **NALAMWAR PRANAY,** S/o Nalam Ashok, aged 30 years, residing at H.No. 4-1-266, Ashok Road, Adilabad, Telangana-504001, do hereby declare that my name has been recorded as Nalamwar Pranay in my educational certificates and other documents. I have changed my name and shall henceforth be known as **NALAM PRANAY** for all purposes. Both names refer to one and the same person.

Date: 18-06-2026
Place: Adilabad

**Sd/- NALAM PRANAY**
Formerly known as Nalamwar Pranay

# చెరువు భూమికి సరిహద్దులు ఏర్పాటు చేయాలి

## తహసీల్దార్‌కు సర్పంచ్ వినతి

కొడిమ్యాల, జూన్ 18,(ప్రజాజ్యోతి):
మండలంలోని రాంసాగర్ రెవెన్యూ శివారులో ఉన్న డబ్బు తిమ్మయపల్లి గ్రామానికి చెందిన తిరుమలయ్య కుంట చెరువు భూమికి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని కోరుతూ సర్పంచ్ సురకంటి లావణ్య తహసీల్దార్ నరేష్ కు వినతిపత్రం అందజేశారు. చెరువు సర్వే నంబర్ 52లో ఉందని, చెరువు భూమి అన్యాక్రాంతం కాకుండా



గ్రామస్తులు పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. చెరువు భూమికి వెంటనే సర్వే నిర్వహించి అధికారిక హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించే చర్యలు చేపట్టాలని ఆమె వినతిలో కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ముత్యం రెడ్డి,గండి హరికృష్ణ పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో బంధు ప్రీతి ?,

## ఫోటోలకే హాజరు.పనులకి దుమ్మా.?

ఎండపల్లి జూన్ 18, ప్రజాజ్యోతి,
మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం అమలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పని చేయకుండా కేవలం ఉదయం, మధ్యాహ్నం ,ఫోటోలు దిగి హాజరు నమోదు చేసుకొని ప్రభుత్వ డబ్బులు దోచుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.పనికి వెళ్లిన కొంత మంది ఉపాధి హామీ కూలీలు ఉదయం ఫోటో దిగిన వెంటనే ఇంటికి వెళ్లిపోతూ వారి సొంత పనులు చేసుకుని మధ్యాహ్నం మళ్లీ ఫోటో కోసం మాత్రమే హాజరవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఉదయం వెళ్లిపోయిన కూలీలకు,కూలీల్లో వారి బంధువులకు మధ్యాహ్నం ఫోటో కోసం ఫోన్లు చేసి పిలిపిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి,.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న, అవినీతిని,అలాగే పనిచేయకుండా ప్రభుత్వ సొమ్ము దోచుకుంటున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామి పనుల పై క్షేత్ర పర్యవేక్షణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మానసిక ,శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో మేలు,

## గ్రామ సర్పంచ్,మారం సునీత జలంధర్ రెడ్డి,

ఎండపల్లి, జూన్ 18,ప్రజా జ్యోతి
ఎండపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున ఎండపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజం అని,మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని, ఓడిపోయిన వాళ్లు బాధపడకుండా గెలిచే వరకు ప్రయత్నం చేయాలని తెలిపారు యువత ఎక్కువ చెడు వ్యసనాల బారిన పడకుండా ఇలాంటి క్రీడలను ఎంచుకోవడం ద్వారా వాళ్ల భవిష్యత్తులో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీతో పాటు క్యాస్ ప్రైస్ ను కూడా ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు



ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి ఎండపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కొమురయ్య ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి కొమురయ్య వార్డు సభ్యులు సబ్బ మధు ఇప్ప రాజేశం సంపత్ స్వామి రేగుంట అంజి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు మరింత చేరువగా నిత్యావసర సేవలు

ముస్తాబాద్, జూన్ 18 ( ప్రజా జ్యోతి )
తెర్లుమద్ది గ్రామంలోని కశీరు ప్రాంతంలో గ్రామ పంచాయతీ నిధులతో సుమారు రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రోజువారీ కూరగాయల మార్కెట్‌ను ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు తాజా, నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండేలా ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



అలాగే గ్రామంలో కూరగాయలు పండించే రైతులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశం కలగడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ రిబ్బన్ కట్ చేసి మార్కెట్‌ను ప్రారంభించారు. అనంతరం మార్కెట్‌లోని వ్యాపారుల వద్ద నుండి గ్రామ ప్రజలు కూరగాయలను కొనుగోలు చేసి మార్కెట్ సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నెత్తేట్ల రమాదేవి, కొమ్మెట రాజు, కొమ్మెట రాజలింగయ్య, అంతడుపుల మంజుల దేవయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్యస్వామి, మామిండ్ల కానుకవ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, రైతులు, కూరగాయల వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు
.

# అనంతరంలో గణంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట జూన్ 18(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం రోజు యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవత పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినారు మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరగా,యువకులు కేరింతలు కొడుతూ వేడుకలకు ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.శివశక్తుల పూనకాల నడుమ గ్రామదేవత పోచమ్మ ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు



చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల వేడుకల్లో గ్రామ ప్రజలు ,యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

# దొర మెప్పు కోసమే కొప్పుల, ఆర్ఎస్పీ విమర్శలు:

## సంక్షేమ శాఖ టెండర్లలో అవినీతి ఆరోపణలు నిరాధారం

కరీంనగర్ బ్యూరో,జూన్ 18 (ప్రజాజ్యోతి ) మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ రావు మెప్పు కోసం తనపై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. గురువారం కరీంనగర్ ఆర్&బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సంక్షేమ శాఖలో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను ఖండించిన మంత్రి, విద్యార్థులకు అవసరమైన వస్తువుల కొనుగోలుకు రూ.683 కోట్ల టెండర్లు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా రూ.500 కోట్ల కొనుగోళ్లు మాత్రమే జరిగాయని తెలిపారు. మొత్తం రూ.1,183 కోట్ల టెండర్లపై రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ అవమానానికి గురైనప్పుడు తాను ప్రతిపక్షంలో ఉండి సాటి దళితుడిగా అండగా నిలిచానని గుర్తుచేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ నియోజక వర్గ అభివృద్ధికి పెద్దగా కృషి చేయలేదని విమర్శించారు.దోచుకోవడం, దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కులాంటిదని వ్యాఖ్యానించిన మంత్రి, గతంలో సంక్షేమ శాఖలో పనిచేసిన నాయకులు ఇప్పుడు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.వడ్ల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జరిగిన వడ్ల కొనుగోళ్లలో తనకు ఎంత కమిషన్ వచ్చిందో



ప్రజలకు చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.

# మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయాలి..

గంభీరావుపేట జూన్ 18 (ప్రజా జ్యోతి):
జిల్లాలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ, పని ప్రదేశాల్లో భద్రతా చర్యలు, మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు వారి హక్కులపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా గంభీరావుపేట మండలంలోని ముచ్చెర్ల, లింగన్నపేట గ్రామాల్లో గురువారం ఉపాధి హామీ పనులకు హాజరయ్యే మహిళలకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు.మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా జిల్లా షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని షీ టీమ్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల, రవి, సిబ్బంది శ్రీనివాస్, ప్రియాంక, శ్రీలత పాల్గొన్నారు.





# డీర్ పార్కులో ఘనంగా వన మహోత్సవం

కరీంనగర్ బ్యూరో, జూన్ 18( ప్రజాజ్యోతి )
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కరీంనగర్ నగరంలోని డీర్ పార్కులో బుధవారం సాయంత్రం ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్





కమిషనర్ గౌస్ ఆలం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో పాటు పలువురు అధికారులు మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మహిళలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలంటే మొక్కల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టాలని అధికారులు పిలుపునిచ్చారు.అనంతరం హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని డీర్ పార్కులో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, అధికారులు తిలకించారు. అంతకుముందు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యమంత్రి సభను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో షర్మిల, మెప్మా పీడీ స్వరూపారాణి, డీఆర్డీఓ గీత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, కరీంనగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షౌకత్ హుస్సేన్, స్ట్రైక్ ఫోర్స్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షౌకత్ అలీతో పాటు పలువురు అటవీశాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భూసేకరణలో రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యం

- న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతుల డిమాండ్
- రైతుల విన్నపాలను ప్రభుత్వానికి నివేదిస్తాం: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూన్ 18 (ప్రజాజ్యోతి): గణపసముద్రం రిజర్వాయర్ భూసేకరణకు సంబంధించి రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి చర్చల





కమిటీ సమావేశంలో రిజర్వాయర్ పరిధిలోని 164 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ భూములు అత్యంత విలువైనవని, వ్యవసాయమే జీవనాధారమని పేర్కొంటూ న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎకరాకు రూ.12.50 లక్షల కంటే అధికంగా నష్టపరిహారం చెల్లించాలని విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మార్కెట్ ధరలకు అనుగుణంగా పరిహారం నిర్ణయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని, రైతుల అభ్యర్థనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక తనిఖీలో భాగంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈవీఎం గోదాంను నిరంతరం తనిఖీ చేస్తూ సమగ్ర నివేదికలను



సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల భద్రత, రక్షణకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరును పరిశీలించిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదుల ఏర్పాట్లను కూడా పరిశీలించి భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల ఆరోగ్య పరిరక్షణకు ఆర్‌బీఎస్‌కే సేవలు సమర్థవంతంగా అమలు చేయాలి

- అవసరమైన పిల్లలకు మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సలు అందించాలి : డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు

మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలో బాలల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రీయ బాల్య స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) రామయ్య బౌలిలో ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. “నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు” అని పేర్కొన్న ఆయన, జిల్లాలోని 932 ప్రభుత్వ పాఠశాలలు, 1,255 అంగన్‌వాడీ కేంద్రాలు, 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 7 ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా




మొత్తం 2,26,647 మంది బాలబాలికలకు ప్రణాళికాబద్ధంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన పిల్లలకు అవసరమైన చికిత్సలు అందించడంతో పాటు, మెరుగైన వైద్యం అవసరమైన వారిని పైస్థాయి ఆసుపత్రులకు తరలించి చికిత్సలు చేయించాలని ఆదేశించారు. శస్త్రచికిత్సలు అవసరమైన పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు జిల్లాలో 52 మంది పిల్లలకు వివిధ ఆరోగ్య సమస్యలపై శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. స్టాప్ డయేరియా కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు వంటి ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో కూడా ఆర్‌బీఎస్‌కే సిబ్బంది చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో డా. ఎన్. శైలజ, డా. రాజు, డా. పులి విద్య, డా. విజయ్, డా. ప్రవీణ్, హన్మంతు, సీతారామ్ గౌడ్, సుభాష్ చంద్రబోస్‌తో పాటు జిల్లాలోని ఆర్‌బీఎస్‌కే వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- వ్యసనాలపై అవగాహనతోనే యువతకు రక్షణ
- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టి, యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించనున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాల పోస్టర్‌ను గురువారం కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక స్థాయిలో తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడతాయని అన్నారు. యువతలో అవగాహన పెంపొందించడం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని



పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను నషా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. సుధారాణి, డీసీపీఓ ఎం. రాంబాబు, సీడీపీఓలు, డ్రగ్ డీ–అడిక్షన్ సెంటర్ కో–ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, వారి బృందం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తాం : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ విజయవంతం కావాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరిన కలెక్టర్, బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలు సేకరిస్తారని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని కుటుంబ సభ్యుల వివరాలను నమోదు




చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూలై 24 నుంచి 30 వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతామని వివరించారు.
జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఎవరైనా తప్పుడు సమాచారం అందించినట్లయితే నేరుగా పేరు తొలగించకుండా, ముందుగా నోటీసు జారీ చేసి విచారణ నిర్వహించిన తర్వాతే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
వలస వెళ్లిన వారు, మరణించిన వారు, డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లోని సెక్షన్–31 ప్రకారం ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.
ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన వారు ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, సాయి బాబా (ఐఎన్‌సీ), యాద సత్యం (బీఆర్ఎస్), పి. రాజేందర్ రెడ్డి (బీజేపీ), ఎం.డి. అబ్దుల్ హాది, సాదతుల్లా (ఎంఐఎం), బి.డి. సామ్యూల్ (వైఎస్ఆర్‌సీపీ), వై. నర్సింహులు (బీఎస్పీ), ఎం. మురళి (టీడీపీ) తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరమ్మత్తు పనులు 20 రోజుల్లో పూర్తి చేయాలి

- తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, జూన్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన సివిల్, ఎలక్ట్రికల్ మరమ్మత్తు పనులను 20 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. తరగతులు ఇప్పటికే ప్రారంభమైనందున ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కళాశాల ప్రిన్సిపాళ్లకు సూచించారు.
గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పంచాయతీ రాజ్, విద్యా మౌలిక సదుపాయాల ఇంజినీరింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మరమ్మత్తు పనులు, ఇంటర్ ప్రవేశాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 13 కళాశాలలకు సంబంధించిన సివిల్, ఎలక్ట్రికల్ మరమ్మత్తు పనుల పురోగతిని కళాశాలల వారీగా పరిశీలించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐదు కళాశాలలు, విద్యా మౌలిక సదుపాయాల ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఎనిమిది కళాశాలల్లో జరుగుతున్న పనుల స్థితిగతులను ప్రిన్సిపాళ్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఒకటి, రెండు కళాశాలలు మినహా మిగతా అన్ని కళాశాలల్లో పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటాన్ని గుర్తించిన కలెక్టర్, వాటిని వెంటనే ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల సమస్యలు ఉన్నచోట కొత్త కాంట్రాక్టర్లను నియమించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. మరమ్మత్తు పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని,



రాబోయే 15 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ప్రిన్సిపాళ్లకు ఆదేశించారు. ఏ కళాశాలలోనైనా పనులు ప్రారంభం కాకపోతే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ద్వారా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పనుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కళాశాలల్లో అడ్మిషన్ల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ప్రవేశం కోసం వచ్చిన ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించాలని, ఎవరికీ నిరాకరణ లేకుండా అడ్మిషన్లు ఇవ్వాలని ఆదేశించారు. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 4,838 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు మొదటి సంవత్సరంలో 2,866 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రమణి వివరించారు. అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లభించే సౌకర్యాలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.
తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు విద్యా పరంగా నష్టపోకుండా అడ్మిషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపాళ్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రమణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పీఆర్, ఈడబ్ల్యూఐ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించిన.గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్

-అంగన్‌వాడీ పిల్లలకు ఉచితంగా యూనిఫాంల పంపిణీ

చిన్నంబావి, జూన్ 18 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ పిల్లలకు ప్రభుత్వం అందజేసిన ఉచిత యూనిఫాంలను స్థానిక గ్రామ సర్పంచ్ కేతపోగు జయమ్మ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ లక్ష్మయ్య మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలను నర్సరీ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఏకరూప దుస్తులను అందించడం ద్వారా చిన్నారుల్లో సమానత్వ భావన పెంపొందుతుందని తెలిపారు. చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ అలవడటంతో పాటు ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా పేద, ధనిక తేడాలు తొలగిపోయి అందరూ ఒకేలా కనిపించడం వల్ల సమానత్వం పెరుగుతుందన్నారు.అలాగే ఆకర్షణీయమైన యూనిఫాంలు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించి హాజరు శాతాన్ని పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా యూనిఫాంలను అందించడం ద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ నుంచి ప్రాథమిక పాఠశాలకు వెళ్లనున్న చిన్నారులకు వీడ్కోలు పలుకుతూ వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆశీర్వదించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు చిన్నారులకు పుస్తకాలు అందజేసి స్వాగతం పలికారు. అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ మాట్లాడుతూ, తమ కేంద్రంలో చదివిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతాపగ జయమ్మ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



అలివేలు, అంగన్‌వాడీ టీచర్లు బి. గోవిందమ్మ, కే. గోవిందమ్మ, ఎల్. అరుణ, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల మరమ్మతు పనులు వేగవంతం చేయాలి

- అంగన్‌వాడీ పనులపై కూడా ప్రత్యేక దృష్టి
- నెల రోజుల్లోగా అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో భవనాల మరమ్మతుల కోసం మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మరమ్మతు పనుల పురోగతిని



సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులను వచ్చే నెల రోజుల్లోగా పూర్తి చేసేలా కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. పనులు పూర్తయిన అనంతరం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి మంజూరైన నిర్మాణ, మరమ్మతు పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి
జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. జూన్ 23న నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జూనియర్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య, డీఐఈఓ నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలి

-సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి
-వసతి గృహాలలో పరిశుభ్రత పాటించాలి

నాగర్ కర్నూల్ :18 జూన్ (ప్రజా జ్యోతి) సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేవిధంగా అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృతపర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో విస్తృత పర్యటన నిర్వహించారు.ఈ పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలన అనంతరం అభివృద్ధి పనులపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేసి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఉన్న గృహాలను సందర్శించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణ స్థితిగతులు,ప్రభుత్వ సహాయం అందుతున్న తీరు,ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీసిన కలెక్టర్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించి నిర్మాణాలను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ చేరవేయడం కోసం అధికారులు బాధ్యతని వహించి ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ముఖ్యంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో గృహ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వెల్దండ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన ఉడుత



జంగయ్యకు ఇందిరమ్మ ఇల్లు సదరం ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ యాదమ్మ జిల్లా కలెక్టర్‌ను కోరగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు చేపట్టి జంగయ్యకు ఇందిరమ్మ ఇల్లు, సదరం ధ్రువపత్రం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి వసతులు,పరిశుభ్రత విద్యార్థుల సౌకర్యాలు,భోజన నాణ్యత తదితర అంశాలపై ఆరా తీసారు.వసతి గృహం భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కలెక్టర్ను కోరగా స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని,విద్యార్థుల అవసరాలు, భద్రతను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటామన్నారు.వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం,పరిశుభ్రమైన వాతావరణం,మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టి వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండరాదన్నారు.మండలంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని సమస్యల పరిష్కారంలో అధికారులు అందుబాటులోఉండి ప్రభుత్వ లక్ష్య సాధనలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కృష్ణ,తహసీల్దార్ కార్తీక్ కుమార్,ఎంపీడీవో కృష్ణ, ఎంఈవో చంద్రుడు నాయక్,సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్,పెద్దాపూర్ సర్పంచ్ కేశమల్ల అనూష,అధికారులు,ఆయా గ్రామపంచాయతీ ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామానుజాపూర్ జిపి పరిధిలో అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ పంచాయతీలో జిపి పరిధిలో ఉన్న గుంటూరుపల్లి, రామానుజాపూర్, చెంచుకాలనీ అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రామానుజాపూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రాగుల రవి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న చిన్న పిల్లలను తప్పనిసరిగా అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు,3 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా అంగన్ వాడీ సేవలు పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రాగుల రవితో పాటు వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి జినుక రజినీ కాంత్,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు,విఓఏలు,రామానుజాపూర్ అంగన్ వాడీ టీచర్ నాగుల వరలక్ష్మి,గుంటూరు పల్లి అంగన్ వాడీ టీచర్ ఎనగందుల సునీత,చెంచు కాలనీ అంగన్ వాడీ టీచర్ కట్ల పూజారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో తప్పిదాలతో ఇందిరమ్మ ఇళ్లకు దూరమైన అర్హులు..!


- అధికారుల నిర్లక్ష్యానికి బలైన పేదల ఆశలు
- కార్యాలయాల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు మా తప్పేంటి? అంటూ ఆవేదన..



**పర్వతగిరి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలువురు నిజమైన అర్హులు లబ్ధికి దూరమయ్యారనే ఆరోపణలు మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో గ్రామస్థాయిలో జరిగిన నిర్లక్ష్యం, అవగాహన లోపం, ఫోటో నమోదు తప్పిదాలు పేద కుటుంబాల ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల సొంత ఇంటి స్థలం వద్ద ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో పనిచేసిన కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరి ఫోటోలను వారు నివసిస్తున్న కిరాయి గదుల వద్ద, మరికొందరిని పొరుగువారి ఇళ్ల ముందు నిలబెట్టి చిత్రీకరించడంతో సాంకేతికంగా వారు అర్హత కోల్పోయినట్లు బాధితులు చెబుతున్నారు. ఇల్లు వస్తుందనే ఆశతో నెలల తరబడి ఎదురుచూసిన పేద కుటుంబాలు జాబితా విడుదల తర్వాత తీవ్ర నిరాశకు గురయ్యాయి. మాకు సొంత స్థలం ఉన్నా అధికారులు సరిగ్గా నమోదు చేయలేదు. వారి తప్పిదానికి మేమెందుకు శిక్ష అనుభవించాలి? అంటూ బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం వేడుకుంటున్నారు. మరోవైపు అర్హుల పేర్లు జాబితాలో కనిపించకపోగా, కొందరు అనర్హులు లబ్ధిదారులుగా ఎంపిక కావడం గ్రామాల్లో అనుమానాలకు తావిస్తోంది. అర్హులకు రాని ఇండ్లు అనర్హులకు ఎలా వచ్చాయి? ఎంపిక ప్రక్రియలో ఎక్కడ తప్పు జరిగింది? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. కొందరు ఇప్పటికే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించగా, మరికొందరు గృహ ప్రవేశం చేశారు. నిజమైన అర్హులు మాత్రం కార్యాలయాల మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని ఉన్నతాధికారులు అత్యంత సీరియస్‌గా తీసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫోటో నమోదు ప్రక్రియలో జరిగిన లోపాలను గుర్తించి, అర్హత కోల్పోయిన నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, పేదల గృహ కలను సాకారం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎడిఎంసీ నియామకంపై మున్సిపాలిటీ కమిషనర్‌కి 28వ వార్డు కౌన్సిలర్ వినతిపత్రం

- కౌన్సిలర్ శ్రీమతి జూలూరి రోజా రాణి



**నర్సంపేట జూన్ 18 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మునిసిపాలిటీలో ఏ డిఎంసీ పోస్టు నియామకంలో జరుగుతున్న అవకతవకలపై 28వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి జూలూరి రోజా రాణి మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రోజా రాణి మాట్లాడుతూ,ప్రభుత్వం నియమించిన ఎడిఎంసీ కి బాధ్యతలు అప్పగించకుండా వెనక్కు పంపడం,తాత్కాలిక పద్ధతిలో అర్హతలు లేని వారిని నియమించే ప్రయత్నం చేయడం సరికాదు,ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే భర్తీ చేయాలి. ఏ అర్హతలతో నియామకం చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది. సొంత మనుషులను నియమించి అవకతవకలను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతున్నదేమోనని ప్రజలు అనుమానిస్తున్నారు. అని తెలిపారు. జిల్లా కలెక్టర్‌ఆమోదంతో వచ్చిన,ప్రభుత్వ సర్వీసుకు చెందిన అర్హులైన వ్యక్తిని మాత్రమే ఎడిఎంసీ గా నియమించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత,కాసుల నాగేంద్రబాబు,ఠాగూర్ విజయ్ సింగ్,చేను నరేష్,బిజెపి నాయకులు,28వ వార్డు ప్రజలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఖచ్చిత ఓటరు జాబితాకు ప్రజల సహకారం కీలకం

- ఎస్ఐఆర్-2026 అవగాహనకు 2కె రన్ - కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 18, (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిగా నిలిచే ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చాహాత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)పై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 2కె రన్‌ను అదాలత్ సర్కిల్‌లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద డీసీపీ ధార కవితతో కలిసి ఆమె ప్రారంభించారు. ర్యాలీ అక్కడి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌ఓలు, రాజకీయ పార్టీల బీఎల్ఏల సమక్షంలో ఇంటింటికీ వెళ్లి డిక్లరేషన్, ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రజలు ఈ ప్రక్రియకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు. సేకరించిన వివరాల ఆధారంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. తప్పు సమాచారం అందిన సందర్భాల్లో నేరుగా పేరు తొలగించకుండా నోటీసులు జారీ చేసి విచారణ అనంతరమే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, మరణించిన వ్యక్తులు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓటర్ల వివరాలను గుర్తించి జాబితాను పరిశుద్ధీకరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితాలో పేరు లేని అర్హులు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకునే ప్రతి భారతీయ పౌరుడు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హుడని తెలిపారు. అర్హత కలిగిన ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోందన్నారు. ఓటర్లకు అవసరమైన సమాచారం అందించేందుకు జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఈఆర్‌వో కార్యాలయం, తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1950 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నమోదు, సవరణలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సంబంధించిన సమాచారం పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ధార కవిత, అదనపు కలెక్టర్ రవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌కు గుడ్‌బై పర్యావరణానికి గ్రీన్ సిగ్నల్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 18, (ప్రజా జ్యోతి) :** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మార్కెట్లను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో హన్మకొండ ఎక్సయిజ్ కాలనీ రైతు బజార్ లో ఏర్పాటు చేసిన జూట్, క్లాత్ మరియు బయోడిగ్రేడబుల్ బ్యాగుల ప్రత్యేక స్టాల్‌ను గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అందువల్ల ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులు, బయోడిగ్రేడబుల్ బ్యాగుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారులు, వినియోగదారులు ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని

### ప్రత్యామ్నాయ బ్యాగుల ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పర్యావరణ హిత ఉత్పత్తులను వినియోగించాలని కోరారు. ఇకపై మార్కెట్లను దశలవారీగా ప్లాస్టిక్ రహిత మార్కెట్లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక స్టాల్ ద్వారా ప్రజలకు అందుబాటు ధరల్లో ప్రత్యామ్నాయ బ్యాగులు లభిస్తాయని, వాటిని వినియోగించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారిలో కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ రాజారెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, బల్దియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 17 (ప్రజాజ్యోతి) :** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా ఐకేపీ రైతు సేవా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం, జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించి, కేంద్రంలోని సౌకర్యాలు, నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. నకిలీ, నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ-పాస్ యంత్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రైతులకు విక్రయాల నమోదు, బిల్లుల జారీ, స్టాక్ నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి, సంబంధిత నిర్వాహకులకు సూచనలు చేశారు. అలాగే బిల్లు బుక్కులను పరిశీలించి, ప్రతి లావాదేవీకి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, పారదర్శకతతో వ్యవహరించాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాన్ని క్రమబద్ధంగా, సమర్థవంతంగా నడిపిస్తే ప్రతి నెల రూ. 20 వేల నుంచి రూ. 30 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు విశ్వసనీయ సేవా కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, రైతు సేవా కేంద్రాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్‌ఎస్ ల్యాబర్తి ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం





- అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్.
- స్టూడెంట్ డైరీలు, బడిబాట బ్రోచర్ల ఆవిష్కరణ
- దాతలకు ఘన సన్మానం

**వర్ధన్నపేట, జూన్ 18,ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న జెడ్పీహెచ్‌ఎస్ ల్యాబర్తి ఉపాధ్యాయుల సేవలు అత్యంత ప్రశంసనీయమని వరంగల్ అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్ అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) రంగయ్య నాయుడు సమక్షంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్టూడెంట్ డైరీలు, బడిబాట బ్రోచర్లను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపును లక్ష్యంగా పెట్టుకుని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా జెడ్పీహెచ్‌ఎస్ ల్యాబర్తి ఉపాధ్యాయుడు సోమవరపు యుగంధర్ తన సొంత ఖర్చులతో ఆకర్షణీయమైన బడిబాట బ్రోచర్లను ముద్రించి అందించారు. అదేవిధంగా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంపొందించేందుకు ప్రముఖ విద్యావేత్త, భారతి విద్యాభవన్ విద్యాసంస్థల చైర్మన్ తక్కళ్ళపల్లి బుచ్చిబాబు సౌజన్యంతో సమకూరిన 250 స్టూడెంట్ డైరీలను అడిషనల్ కలెక్టర్ ఆవిష్కరించారు.

**దాతలకు ఘన సన్మానం :** పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం 250 డైరీలను ఉచితంగా అందించిన తక్కళ్ళపల్లి బుచ్చిబాబును, అలాగే పాఠశాల మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు సోమవరపు యుగంధర్‌ను అడిషనల్ కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగం శైలజ, ఉపాధ్యాయులు వేణు కుమార్, రఘువీర్, హరిలాల్, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మంగపేట, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** మండలంలోని రాజుపేట గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మంగపేట మండలం బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ నాయకులు మలికంటి శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా రాజుపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు మలికంటి శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి 45,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యడ్లపల్లి నరసింహారావు, జిల్లా యూత్ నాయకులు బాడిస నాగ రమేష్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల సీనియర్ నాయకులు బండ్ల మధు ప్రసాద్, పోదా వెంకట్రావు, చదలవాడ సాంబశివరావు, సయ్యద్ హుస్సేన్, కర్రి శ్రీను, వసంత రెడ్డి. పల్లికొండ నరసింహారావు, నిమ్మగడ్డ ప్రవీణ్. ఎండి కౌసర్ పాషా, రాయ సాహెబ్, కర్రి శ్యాంబాబు, కోడె రాము, ముళ్ళపూడి సత్యనారాయణ, కిరీటం విశ్వేశ్వరరావు, మద్దిపాటి చిన్నసితదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్‌ల ప్రక్రియ వేగవంతం

- విద్యార్థుల అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ఇంటింటి ప్రచారం
- మైలారం గ్రామంలోని జడ్పీ పిపీ ఎస్ప పాటశాలలో విద్యార్థుల సమాచారాన్ని సేకరించిన కళాశాల అధ్యాపకులు




**రాయపర్తి జూన్ 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బైరి సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి స్థానిక విద్యార్థులసమాచారాన్ని పాఠశాల ఇంచార్జ్ అనిత నుండి సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందని నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే తమరు పిల్లలను చదివించుకోవాలని ప్రభుత్వ పథకాలను అంది పుచ్చుకోవాలని కోరారు. కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు క్రీడలు, వ్యాయామము సబ్జెక్టులతోపాటు బోధించ బడతాయన్నారు. వీటితోపాటు నాణ్యమైన భోజనము అల్పాహారం యూనిఫాంలో కూడా అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల/కళాశాల అధ్యాపకులు...బైరి సుధాకర్, సునిల్ రెడ్డి, ఉపాధ్యాయులు గోవర్ధన్, రవీందర్, మమత తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష

- మున్సిపాలిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- సిఐటియు కార్మికుల అధ్యక్షులు మడికొండ ప్రమోద్



**పరకాల, జూన్ 18, (ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. 60 సంవత్సరాలు పైబడిన లేదా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమా, సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 22న కలెక్టర్ కార్యాలయం, 29న ఎమ్మెల్యే నివాసం, 30న మంత్రి నివాసం ముందు ఆందోళనలు నిర్వహించనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు బొచ్చు ఐలయ్య మంద మహేష్, కొమ్ముల.మహేష్, ఒంటరి అశోక్, కోయిల సుమన్, రత్నం జీవన్, చెరుకు నాగరాజ్, సరోజన, మడికొండ వసంత, దుప్పటి తిరుమల,మడికొండ సాంబ తదితరులు పాల్గొన్నారు.

## సోదా కుటుంబాన్ని పరామర్శించిన మంద కృష్ణ మాదిగ



**పరకాల, జూన్ 18, (ప్రజాజ్యోతి) :** వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 53వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సోదా కిరణ్ కుమార్ సతీమణి శాలిని ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాలిని మృతితో కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం శాలిని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదింటి ఆత్మగౌరవానికి చిరునామా ఇందిరమ్మ ఇల్లు!

## యరగండ్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల పండగ

## లబ్ధిదారులకు ఆత్మీయ కానుకలు అందించిన మర్రిగూడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్

## నియోజకవర్గానికి మరో 2 వేల ఇండ్లు... త్వరలోనే రెండో విడత మంజూరు

మర్రిగూడ, జూన్ 18(ప్రజాజ్యోతి ):పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, వారి ఆత్మగౌరవాన్ని పెంచేందుకే ప్రజా ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ ఇండ్ల' పథకాన్ని తీసుకువచ్చిందని మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల బృహత్తర కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇండ్లలో జరిగిన గృహప్రవేశ పూజల్లో పాల్గొని, వారికి ఆత్మీయ కానుకలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**లబ్ధిదారుల కళ్లలో ఆనందం మరిచిపోలేనిది:రాందాస్ శ్రీనివాస్:**

ఈ సందర్భంగా రామదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలు కొన్ని ఏండ్లుగా సొంత గూడు లేక పూరి గుడిసెల్లో, అద్దె ఇండ్లలో అనేక ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి బతుకుల్లో వెలుగులు నింపేందుకే ప్రజా ప్రభుత్వం మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగానే మర్రిగూడ మండలానికి మొదటి విడతలో 540 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు.సొంతింటి కల నెరవేరిన వేళ లబ్ధిదారుల కళ్లలో చూసిన ఆనందం నా జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనిది. ఈ బృహత్తర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాల్గొనడం నాకు గర్వకారణంగా ఉంది.

**యరగండ్లపల్లిలో రూ.2 కోట్లతో ఇండ్ల నిర్మాణం:**

యరగండ్లపల్లి గ్రామంలో మొదటి విడత



కింద 39 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ఒక్కొక్క ఇంటికి రూ. 5 లక్షల అంచనా వ్యయంతో మొత్తం 2 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని రామదాసు శ్రీనివాస్ వివరించారు. గ్రామంలో నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న కందుకూరి అలివేలు, కొత్త యాదయ్య, వనపర్తి ధనమ్మ, మహమ్మద్ అమీనా బేగం తదితరుల గృహాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.

**త్వరలోనే రెండో విడత ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు!:**

తెలంగాణలో పేదలెవరూ ఇల్లు లేదని బాధపడకూడదనే సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల చొప్పున రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయబోతున్నట్లు ప్రకటించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజాప్రభుత్వ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. విడతల వారీగా అర్హులందరికి ఇండ్లు కట్టించి, పూరి గుడిసెలు లేని గ్రామంగా యరగండ్లపల్లిని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడెం వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,కాకులవరం కరణ్ కుమార్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కురంపల్లి జంగయ్య,బొమ్మిడి దర్శన్, సిలువేరు యాదయ్య,బచ్చనగోని వెంకన్న,మాజీ ఎంపిటిసి అందుగుల ముత్యాలు,వల్లంల శ్రీనివాస్,గ్యార వెంకటేష్,అనిమల్ల లక్ష్మయ్య, గండు అగ్గిరాములు,మాడెం శంకర్, దండేటికార్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

మోత్కూరు, జూన్ 18 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మెంట



ఎల్లయ్య మాట్లాడుతూ కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2 వ పిఆర్సి లో కనీస వేతనం రూ.26000/లు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్మికుల వేతనాల నుండి 2025 జనవరి నుండి మే 2026 వరకు పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని, కార్మికులు మరణిస్తే రూ.30,000 వరకు ఇవ్వాలని, వర్షాకాలంలో సబ్బులు, నూనెలు, రైన్ కోట్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలి, ఈఎస్ఐ లో మెరుగైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు డి.లింగమ్మ, కే.లక్ష్మి, ఎన్. అండాలు, డి.మల్లమ్మ, సిహెచ్.అరవింద్, కె.అవినాష్, కే.స్వామీ, ఎం. బిక్షం, డి. అండాలు, టి. వెంకన్న , ఏం. సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే విజయవంతానికి బీఎల్వోలు కృషి చేయాలి

మునగాల, జూన్ 18 (ప్రజాజ్యోతి): ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వే (ఎస్ఐఆర్)ను విజయవంతంగా నిర్వహించేందుకు మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్వోలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ట్రైనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్వే నిర్వహణ విధానం, గృహాల



వారీగా వివరాల సేకరణ, ఫారాల పూరణ, ఓటర్ల వివరాల ధృవీకరణ, అర్హుల నమోదు, అనర్హుల తొలగింపు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ డివిజనల్ ఆర్డీఓ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన కార్యక్రమమని అన్నారు. బీఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సర్వే ప్రాముఖ్యతను వివరించి వారి సహకారాన్ని పొందాలని కోరారు. మునగాల మండల తహసిల్దార్ సరిత మాట్లాడుతూ, సర్వే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అధికారులు అందించే సూచనల మేరకు విధులు నిర్వర్తించాలని తెలిపారు. సర్వేకు సంబంధించిన సందేహాలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సీనియర్ సహాయకులు స్వప్న, ఆర్ఐ రామారావు, ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు బీఎల్వోలు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం సర్వే నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి బీఎల్వోల సందేహాలను నివృత్తి చేశారు. జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే సర్వేను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఏఈ వసంత

మునగాల, జూన్ 18 (ప్రజా జ్యోతి): మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను గురువారం అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) వసంత పరిశీలించారు. భవన నిర్మాణ పురోగతిని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎటువంటి రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బదావత్ వీరయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఐదవ వార్డు సభ్యుడు సతీష్ కూడా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీతానగరం గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంజూరు చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇచ్చి, రానున్న రోజుల్లో గ్రామపంచాయతీకి అదనపు నిధులు మంజూరు చేసి మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతన గ్రామపంచాయతీ భవనం పూర్తయితే గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

మునగాల, జూన్ 18 (ప్రజా జ్యోతి): చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బుధవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మునగాల మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లే అవకాశం ఉండటంతో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా వారిని ముందస్తుగా



అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో మండలంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడమే ఈ అరెస్టుల ఉద్దేశమని ఆరోపించగా, పోలీసులు మాత్రం శాంతిభద్రతల పరిరక్షణ కోసమే చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో మునగాల పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు నల్లపాటి నాగరాజు, జానీ, ఎల్ నాగబాబు, దేవలపల్లి అంజి, ఎస్కే సైదా, నారగాని వెంకన్న, రోడ్డ శ్రీను, జ్ఞాన సుందర్, నాగేశ్వరరావు, కోదాటి సైదులు, రాజేష్ తదితరులు ఉన్నారు.

# రైతన్నకు అండగా ప్రజా ప్రభుత్వం:ఎమ్మెల్యే సామెల్

## నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కు పాదం

## రైతులను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు

## రైతులకు కందులు, పెసర్ల బ్యాగులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి): రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్యే మందుల సామెల్ పేర్కొన్నారు. గురువారం మండల



కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎన్ఏపి పథకం కింద రైతులకు ఉచితంగా కందులు మరియు పెసర్ల బ్యాగులను పంపిణీ చేసి మాట్లాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఏఓలు కీలకంగా పని చేయాలన్నారు. నకిలి విత్తనాలు అమ్మినట్లు మండలాలలో తెలిస్తే ఏఓల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అనంతరం వివిధ మండలాల ఏఓలతో మీ మండలాల్లో వరి, పెసర్లు, పత్తి, కందులు, వేరుశనగ పంటలు ఎన్ని ఎకరాల్లో పండించారో వివరణ అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధమవుతున్న రైతులకు యూరియా, డీఏపీ, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు చిరు ధాన్యాల పంటలను పండించాలన్నారు. పంట మార్పిడి విధానంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ లు గుడిపాటి సైదులు, నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, ఏడీఏ రమేష్ బాబు, సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఇంఛార్జ్ ఎంపీడీవో సందీప్, అధికారులు, వివిధ మండలాల ఏఓలు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# మర్రిగూడ కేజీబీవీలో సహాయ వంటమనుషుల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

## పాఠశాలలో 3 పోస్టులు ఖాళీ కేవలం మహిళా అభ్యర్థులకే అవకాశం

## ఈ నెల 19, 20 తేదీల్లో దరఖాస్తుకు గడువు: మండల విద్యాధికారి శారద

మర్రిగూడ, జూలై 18(ప్రజాజ్యోతి ): మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు ఖాళీగా ఉన్న మూడు సహాయ వంట మనుషుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శారద ఒక ప్రకటనలో తెలిపారు. వంట చేయడంలో పూర్వ అనుభవం కలిగి, క్రమశిక్షణతో పనిచేసే మహిళా అభ్యర్థులు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్,స్థానికత ధృవీకరణ పత్రం, విద్యార్హతలు ఏవైనా ఉంటే వాటి తాలూకు జిరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను జతచేసి పాఠశాల పనివేళల్లో సంప్రదించాల్సి ఉంటుంది.నిర్ణీత గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని,గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని ఎంఈఓ శారద స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం మర్రిగూడ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

# వి వో ఏ లకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

## సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్ లక్ష్మి నారాయణ

మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ): తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం




(సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండల ఐకెపి వి వో ఏలు అందరూ సిఐటియు యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికారి మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి వెంకటేశ్వర్లు,మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం రవినాయక్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుమల దుర్గయ్య పొడిచేటి సులోచన సిఐటియు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరా లు గడుస్తున్నా ఇంత వరకు అమలు చేయలే దని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని , ఆన్లైన్ పని ఆపాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలనిపోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ ఈ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు పెంపు కోసం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు. వివో ఎల సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్దమవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకులు జగడం లక్ష్మీపార్వతి, పంబాల విజయలక్ష్మి పెండెం చంద్రకళ, పి నాగలక్ష్మి, ఎం గోవిందమ్మ, కె చంద్రకళ, రేణుక, స్రవంతి ,సువాసిని రజిని తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

నాగార్జునసాగర్ జూన్ 18 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ బీసీ విద్యార్థి విభాగం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు,గురువారం హైదరాబాద్ లోని సీఎం నివాస ముట్టడికి బయలుదేరుతున్న జిల్లా అధ్యక్షుడు కోడా



విజయ్,మల్లెపోగు సునీల్ కుమార్‌లను పోలీసులు ముందుగానే అదుపులోకి తీసుకుని,విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు,ఈ సందర్భంగా బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కోడా విజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేదని స్పష్టం చేశారు,ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు,రాష్ట్రంలో నిలిచిపోయిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి,ఎన్నికల వాగ్దానం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా విద్యార్థినికి ఉచితంగా స్కూటీలను అందించాలి,విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని,అరెస్టయిన నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని

# ఎమ్మెల్యే డా ఆర్ భూపతి రెడ్డికి వినతి

● ఎమ్మెల్యేను కలిసిన నిరుద్యోగ అభ్యర్థులు

● ఉద్యోగ నోటిఫికేషన్లు వెనువెంటనే విడుదల చేయాలని విన్నపం ● సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే



**నిజామాబాదు రూరల్ (ప్రజా జ్యోతి)జూన్ 18**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను వెనువెంటనే విడుదల చేసేలా చొరవ చూపాలని కోరుతూ.. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు విన్నవించారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పాటు పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. 20 వేల పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడేలా చూడాలని తద్వారా అనేకమంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా గ్రూప్స్, డీఎస్సీ తదితర విభాగాల వారీగా ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్లు జారీ అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధితో ఉందని అందుకు నిదర్శనమే ఇప్పటి వరకు దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దీంతో అభ్యర్థులు సంతోషం వ్యక్తంచేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ ఆర్ఎం డిప్యూటీ ఆర్ఎం

● నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యేతో భేటీ

● ఆర్టీసీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచన ● పలు అంశాల పై చర్చ



**నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి )జూన్ 18**

ఇటీవల నిజామాబాద్ ఆర్టీసీ ఆర్ఎం(రీజినల్ మేనేజర్), డిప్యూటీ ఆర్ఎం గా బాధ్యతలు చేపట్టిన కృష్ణమూర్తి, పి.జ్యోతి లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం పలు అంశాల పై చర్చించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అధికారులు ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు.

# హరితశోభ దిశగా నందిపేట..3 వేల మొక్కల మంజూరు..



**నందిపేట, ప్రజాజ్యోతి:**

గ్రామంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు నందిపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో చిన్నాపూర్ నర్సరీ నుంచి 3,000 మొక్కలు నందిపేటకు మంజూరయ్యాయి. గ్రామాన్ని హరితశోభతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం నూడా (చీఖణూ) చైర్మన్ కేశవేణును కలిసి మొక్కల కేటాయింపునకు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ కేశవేణు వెంటనే 3 వేల మొక్కలను మంజూరు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, పాఠశాలలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు గ్రామ పంచాయతీ ఏర్పాట్లు చేస్తోంది. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెరగడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించి మొక్కల మంజూరుకు కృషి చేసిన నూడా చైర్మన్ కేశవేణుకు సర్పంచ్ ఎర్రం లింగం కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం

● ఎమ్మెల్యే డా ఆర్ భూపతి రెడ్డికి ఆహ్వానం ● ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహణ



**నిజామాబాదు రూలర్ ( ప్రజా జ్యోతి) జూన్ 18**

ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం సముదాయ మందిరంలో ఆయుష్ మరియు మేర యువభారత్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి ఆ శాఖ అధికారులు ఆహ్వానం పలికారు . ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారులు డా.తిరుపతి, డా.ఎల్.వెంకటేష్ లు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

### బడిబాట కార్యక్రమంలో

# పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

● విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 18. (ప్రజాజ్యోతి)**

జిల్లాలోని గర్గుల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూకేజీ తరగతిని ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సంచారజాతుల పిల్లలను పాఠశాలలో చేర్పించి వారికి అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రెండు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హైస్కూల్ , ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.గర్గుల్ పాఠశాలకు చెందిన నలుగురు జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న 12 మంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూనే విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక బాధ్యత తీసుకుని చదువుకు ప్రాధాన్యత ఇస్తుండటం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ప్రగతి కోసం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతి చిన్నారి విద్యను అభ్యసించేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, ఎంపీడీవో, సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పి.డి. మధుసూదన్, సీఆర్పీ రాములు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# రేవంత్ రెడ్డి ది తుగ్లక్ పాలన

● రైతులను రోడ్లపైకి లాగిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే

● రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదు

● కేసీఆర్ పాలనలో రారాజుగా ఉన్న రైతు.. నేడు రేవంత్ రాజ్యంలో రోడ్డున పడ్డాడులి

● జిల్లాలో 3 లక్షల మంది రైతులకు కేవలం 4 లక్షల యూరియా సంచుల పంపిణీనా?

● కలెక్టర్ ప్రకటనపై వేముల ప్రశ్నల వర్షం- సొసైటీలపై నెపం నెట్టడం చేతకానితనమే

● అబద్దపు ప్రచారాలు మాని ఎరువులు అందించండి ● పెంచిన కంప్లెక్స్ ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలి బీజేపీ కేంద్ర, ప్రభుత్వానికి డిమాండ్

● ా×జ కి ప్రీమియం చెల్లించక రైతు భీమా పథకం అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం

● ప్రభుత్వం యూరియా సమస్యలు తీర్చకపోతే ఏ గ్రామ రైతులు ఆ గ్రామానికి కథానాయకులై కాంగ్రెస్ పార్టీ నాయకులను నీలాదీయాలి

● ప్రభుత్వము ముందు పలు డిమాండ్లను ఉంచిన ఎమ్మెల్యే వేముల

● ఫోన్‌లో డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాము అని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమణ








**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 18**

రైతులను ఇబ్బంది పెడుతున్న యూరియా యాప్ ను పూర్తిగా రద్దు చేయాలనీ, రైతులకు ఎకరానికి నాలుగు సంచుల యూరియాను ఎలాంటి ఆంక్షలు లేకుండా ఒకేసారి పంపిణీ చేయాలని మరియు సొసైటీలో షాపుల్లో సరిపడా యూరియా విరివిగా ఉంచాలని పలు డిమాండ్‌తో బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చీఠ 63 వేల్పూర్ ఴ రోడ్ భారీ ధర్నా, రస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బాల్కొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు కడుపు మంటతో, ఆవేదనతో రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన దుస్థితిని ఈ రాక్షస ప్రభుత్వం, దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని ధ్వజమెత్తారు. “ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం” ఎన్నటికీ ముందడుగు వేయలేదని, రైతులు లేకపోతే రాజ్యమే లేదని మన పెద్దలు చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు ప్రతి చిన్న అవసరానికి, హక్కుల కోసం రోడ్లెక్కి కొట్లాడాల్సి వస్తోందని, అలాంటి దారుణమైన పరిస్థితి నేడు రాష్ట్రంలో దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) రైతులను కంటికి రెప్పలా, గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు..దశాబ్దాలుగా తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న కరెంట్ కష్టాలను దూరం చేస్తూ 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, వరద కాల్వల ద్వారా గోదావరి జలాలను పోచంపాడుకు తరలించి, అక్కడి నుండి కప్పలవాగు, పెద్దవాగులను నింపిన విధానాన్ని గుర్తుచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా చెక్ డ్యామ్‌లను నిర్మించి, భూగర్భ జలాలను పెంచి రైతాంగానికి సాగునీటి ఢోకా లేకుండా చేశామని వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా పంపిణీలో డిజిటల్ యాప్‌ల పేరుతో కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు.కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అవసరమైన యూరియాను ఎకరానికి 4 సంచుల చొప్పున ఒకేసారి సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ పాలన వల్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు నిర్వహిస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంక్సాపూర్ గ్రామంలో ప్రారంభమైన ఈ నిరసన జ్వాలలు మోర్తాడ్, తిమ్మాపూర్, ధర్మోరా, వేల్పూర్,డొంకల్, మెండోరా, కమ్మర్‌పల్లి, బడా భీమ్‌గల్ వంటి అనేక గ్రామాలకు విస్తరించాయని,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనూ, రైతులు స్వతంత్రంగానూ రాస్తారోకోలు చేస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నారని వివరించారు.జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖాధికారులు ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చేస్తున్న ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు చెప్తున్న లెక్కల ప్రకారమే జిల్లాలో మొత్తం 3 లక్షల మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 1.5 లక్షల మందికి మాత్రమే 4 లక్షల యూరియా సంచులను పంపిణీ చేశారని, అంటే ఒక్కో రైతుకు రెండు సంచులు కూడా సరిగా అందలేదని ఎద్దేవా చేశారు. మిగిలిన 1.5 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు ఒక్క సంచి కూడా అందలేదని ఆరోపించారు.జిల్లాలో దాదాపు 6 లక్షల ఎకరాల సాగు భూమి ఉందని, ఎకరానికి కనీసం 4 సంచుల చొప్పున లెక్కించినా ఒకే పంట కాలానికి 24 లక్షల సంచుల యూరియా అవసరమవుతుందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 4 లక్షల సంచులు మాత్రమే ఇచ్చి, ఇంకా 20 లక్షల సంచుల కొరత ఉండగా స్టాక్ ఫుల్ ఉందని ప్రకటించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సొసైటీలు డిఫాల్ట్ అయ్యాయంటూ కాంగ్రెస్ నేతలు సాకులు వెతుకుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ వేధింపుల చర్యల్లో భాగంగా ఇప్పటికే సొసైటీ చైర్మన్లపై మూడు సార్లు ప్రత్యేక ఆడిట్ నిర్వహించినప్పటికీ ఎలాంటి అవకతవకలు తేలలేదని, 2014కు పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆ బకాయిలు ఉన్నట్లు ఆడిట్‌లో స్పష్టమైందని గుర్తు చేశారు. ఒకవేళ సొసైటీలపై ఏవైనా చర్యలు తీసుకోవాలనుకుంటే తీసుకోవచ్చని, కానీ దానిని సాకుగా చూపి రైతులకు ఎరువులు నిలిపివేయడం దుర్మార్గమన్నారు. డీఫాల్ట్ కానీ సొసైటీ ల్లో మరియు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులలో కూడా ఎందుకు యూరియా దొరకడం లేదని అయన ప్రశ్నించారు. చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బాల్కొండ రైతాంగం అంత అమాయకులు కారని హితవు పలికారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎరువుల కొరత రాకుండా అన్‌సీజన్‌లోనే ముందస్తుగా నిల్వలను తెప్పించి సొసైటీలు, దుకాణాలలో సిద్ధంగా ఉంచేవారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం కోటాలు తగ్గించిన సమయంలో, తాము స్వయంగా ఢిల్లీకి వెళ్లి అప్పటి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చించి, రాష్ట్రంలో పెరిగిన సాగు విస్తీర్ణం, ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌ల వివరాలను వివరించి ఒప్పించి అదనపు కోటాలు సాధించుకున్నామని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి గానీ రైతుల పట్ల ఆ కనీస బాధ్యత లేదని విమర్శించారు.గతంలో రూ. 1200 గా ఉన్న 20:20 (బీస్ బీస్) ఎరువుల బస్తా ధరను నేడు ఏకంగా రూ. 2150 కి జీలుగు 1450 నుండి ఎకంగా 2450 కి పెంచి బీజేపీ కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించకపోతే సమాజం ఏం తింటుందని ప్రశ్నించారు. రైతులను రోడ్ల మీద కూర్చోబెట్టడమే ఈ ప్రభుత్వాల సాధన అయితే, రాబోయే రోజుల్లో అన్నదాతలు పాలకులకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరానికి రూ.10,000 చొప్పున రైతు బంధు అందించి, రూ.75,000 కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని,అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చినా, ఐదు సీజన్లు గడిచినా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అలాగే రూ.2 లక్షల రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బాల్కొండ నియోజకవర్గంలో అనేక మంది రైతులు ఇంకా లబ్ధి పొందలేదని పేర్కొన్నారు.యూరియా సరఫరా విషయంలో కేసీఆర్ ప్రభుత్వం ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసి రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు స్మార్ట్‌ఫోన్లు, యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో యూరియా పొందడం కష్టమవుతోందన్నారు. ఒకేసారి అవసరమైన ఎరువులు ఇవ్వకుండా పరిమితంగా పంపిణీ చేయడం వల్ల రైతులు పలుమార్లు తిరగాల్సి వస్తోందని విమర్శించారు.

### ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 18. (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం గర్గుల్ గ్రామంలో భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులు శ్రీమతి రావుల పెద్ద ఎల్లమ్మ, భిక్షపతి, శ్రీమతి దానబోయిన జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న గృహ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు జిల్లాలో మొదటిసారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు సొంత ఇంటి కల నెరవేరిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, హిమబిందు, డిఎల్పిఓ శ్రీనివాస్, సర్పంచ్ దివ్య, సంబంధిత అధి కారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



### జవహర్ నవోదయ

### (ఇంటర్మీడియట్) ఎంపికైన సత్యశోధక్ విద్యార్థిని

జవహర్ నవోదయ (ఇంటర్మీడియట్) ఎంపికైన సత్యశోధక్ విద్యార్థిని

**కామారెడ్డి జిల్లా (ప్రజా జ్యోతి)జూన్ 18**



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం (2026--27) ఇంటర్మీడియట్ (11వ తరగతి) ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఈ. లక్ష్మి సహస్ర ఎంపిక య్యిందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతిలో 562 మార్కులు సాధించిన ఈ. లక్ష్మి సహస్ర జవహర్ నవోదయ విద్యాలయ సమితి వారు నిర్వహించిన ప్రవేశ ప్రక్రియలో అర్హత సాధించి ఇంటర్మీడియట్ విద్యకు ఎంపిక కావడం విద్యార్థిని కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానం

● మాజీ వైస్ చైర్మన్‌కు పత్రికను అందజేసిన గౌడ సంఘం సభ్యులు

కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 18: శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో జరుగనున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన శు





భపత్రికను గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి విగ్రహ దాతలు డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గల్వా ఇంద్రసేనా రెడ్డి, రామకృష్ణారెడ్డి లకు అందజేశారు. ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవానికి ఆహ్వానించిన అంసానిపల్లి గౌడ సంఘం సభ్యులు గంగాపురం నర్సా గౌడ్, దొర ప్రవీణ్ గౌడ్ ,బొమ్మ చిన్న కిష్టా గౌడ్ ,గంగాపురం శివరామ గౌడ్, బొమ్మ ఎల్లా గౌడ్ తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ నర్సాపూర్‌కు నాలుగు అడుగులు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) ఇంటి చెత్తను ఇకపై ఒకేచోట వేయకుండా తడి, పొడి, హానికర, ప్రమాదకర వ్యర్థాలుగా నాలుగు రకాలుగా విభజించి మున్సిపల్ ఆటోలకే అందించాలని కమిషనర్ సాయికుమార్ సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ చట్టం-2026 అమలులో భాగంగా గురువారం 10వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇలా వేరుచేసిన చెత్తను రీసైక్లింగ్ చేసి ఎరువులుగా, ప్రత్యామ్నాయ వస్తువులుగా మారుస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి



ఒక్కరూ సహకరించాలని వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కండెల రాజు, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై చెత్త పారబోస్తే జరిమానా

● నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులకు తాఖీదులు
● కమిషనర్ సాయికుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య డ్రైవ్

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) జనావాసాల్లో, ప్రధాన రహదారుల పక్కన చెత్త పారబోస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి రుస్తుంపేట కమాన్ వరకు మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టారు. రోడ్లకిరువైపులా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, రోడ్లపై చెత్తను వేస్తున్న పలువురు దుకాణదారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి తాఖీదులు జారీ చేసి, అక్కడికక్కడే జరిమానాలు విధించారు. ప్రజలు, వ్యాపారులు



విధిగా చెత్తను మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని స్పష్టం చేశారు. మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

అల్లాదుర్గం జూన్ 18 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం.. పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడికి వెళ్తారని సమాచారంతో గురువారం మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ బేతయ్య, మాజీ ఎంపిటిసి దశరథ్, నాయకులు శివరాం రాథోడ్, మోహన్ రథోడ్, పవన్, సూర్య కుమార్, లతీఫ్, రాజు తదితరులు ఉన్నారు.

## బంగారు భవిష్యత్తు విద్యార్థులు భాటలు వేయాలి

● నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందించాలి ● విద్యతోపాటు క్రమశిక్షణ కలిగి ఉంటేనే భవిష్యత్తులో మంచి మార్గం ● విద్యార్థులకు దుస్తుల పంపిణీ ● 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి: నరేందర్

దుబ్బాక ప్రతినిధి, జూన్ 18( ప్రజా జ్యోతి) విద్యార్థులు ఉన్నత చదువు చదివి తమ లక్ష్యాన్ని సాధించినప్పుడే చదువు నేర్పిన గురువుకు చదివించిన తల్లిదండ్రులకు గొప్ప పేరు వస్తుందని 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి – నరేందర్ అన్నారు అన్నారు. గురువారం రోజున దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ వన్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు స్వామయ్య తో కలిసి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైందని ఈ దశలో ఏర్పడే క్రమశిక్షణ పట్టుదల






లక్ష్యసాధన భవిష్యత్తులో విజయాలకు పునాదినిస్తాయన్నారు. విద్యార్థులు మంచిగా చదివుకొని చదువు చెప్పిన గురువులకు, చదివిపించిన తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్నామని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు మంచిగా వచ్చి చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, నరసింహులు ,పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, నరసింహారెడ్డి , వైష్ణవి , సిబ్బంది రేణుక , రాజయ్య విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఎవడేం చేస్తాడో చూద్దాం..?

● అక్రమంగా పట్టాభూమి నుండి రోడ్డు ● కిష్టాపూర్‌లో యజమాని ఈజీఎస్ కూలీల వాగ్వాదం ● కోర్టు ద్వారా తేల్చుకుంటా.. యజమాని ● దౌర్జన్యంతో కూలిలు ● నివ్వరపోయిన పోలీసులు ● మరోసారి సర్వే చేయిస్తాం: తహసిల్దార్

పట్టా భూముల నుంచి గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు వేయడానికి ఎవరికీ వ్యక్తిగత హక్కు లేదని ప్రజాప్రయోజనం పేరుతో ప్రభుత్వం రోడ్డు వేయాలంటే చట్టబద్ధమైన పరిహారం లేదా ప్రత్యామ్నాయ భూమిని అందించాలని అక్రమంగా రోడ్డు వేస్తున్న ఉపాధి హామీ









కూలీలను భూమి యజమాని శ్రీనివాస్ చౌదరి అడ్డుకున్న దౌర్జన్యంగా పక్కకు తోసేసి రోడ్డు వేయడ మెంటని ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ శివారులోని ( సర్వే నెంబర్ 108, 112, 114, 106, 104 , 115) నంబర్ లలో గల మొత్తం 5 ఎకరాల నుండి 6 పిట్ల పానాది ఉందంటూ 2 వందల మంది గ్రామస్తులు ఉపాధి హామీ పథకం ద్వారా సర్పంచ్ నేతృత్వంలో 12 పిట్ల వెడల్పు తో మట్టి రోడ్డును వేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే చేసే ముందు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా మా భూమి నుండి రోడ్డు వేస్తున్నారని పసుల మల్లేశం , కర్రే దుర్గమని , సాదుల కిష్టయ్య , సాదుల సక్కుబాయ్ , తాళ్లగడ్డ యాదగిరి లు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది ధృవపత్రాలు వచ్చే వరకు ఒక్క రోజు ఆగండి అని మోరపెట్టుకున్న వినిపించుకోకుండా అక్రమంగా రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. విషయాన్నీ తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా యజమాని శ్రీనివాస్ చౌదరి భూమిలో కాకుండా ఇతర పొలాల నుండి రోడ్డు వేసుకోవాలని ఆదేశించిన బేఖాతారు చేస్తూ రోడ్డు పనులను అలాగే మొదలుపెట్టారు. స్థానిక ఎస్సై కి యజమాని సమాచారం ఇవ్వగా ఇద్దరు కానిస్టేబుల్ లను పంపించారు. వందల మందిని వారు నిలువరించలేక మిన్నకుండిపోయారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని యజమాని పేర్కొన్నారు. పట్టా భూమిలో అక్రమంగా రోడ్డువేయడం ఏంటని ప్రశ్నించారు. వినిపించుకొనే పరిస్థితిలో ఎవరు లేకపోవడంతో కోర్టు ద్వారానే తేల్చుకుంటానని చౌదరి పేర్కొన్నారు. చట్టపరమైన రక్షణ తెలంగాణ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్









, 1905 ప్రకారం భూములను అక్రమంగా ఆక్రమించడం చట్టరీత్యా నేరం అని తహసీల్దార్ శ్రీనివాస్ చారి ని వివరణ కోరగా మరో సారి సర్వేచేయిస్తామని తెలిపారు.

## చేర్వాపూర్ మీదుగా సికింద్రాబాద్‌కు బస్సు ప్రారంభం

● ఎంపీ రఘునందన్ రావు చొరవతో బస్సు మంజూరు ● బస్సును ప్రారంభించిన బీజేపీ మూర్తి రజిత శ్రీనివాస్ రెడ్డి ● హర్షం వ్యక్తం చేసిన చెర్వాపూర్ గ్రామస్తులు

దుబ్బాక ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి) ఎన్నో సంవత్సరాల కల , ఎంతో మంది గ్రామస్తుల ఎదురుచూపులు గ్రామానికి బస్సు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వాపూర్ గ్రామానికి బస్సు రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక బిజెపి ఆరో వార్డు క్యాండిడేట్ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ ఉన్నతాధికారు ల తో మాట్లాడి గురువారం రోజున చేర్వాపూర్ గ్రామం మీదుగా సికింద్రాబాద్ కు వెళ్లేందుకు బస్సు ను పంపించారు. గ్రామస్తులు గ్రామంలోకి బస్సు రాగానే ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల తర్వాత గ్రామం నుండి బస్సు వెళ్లడం సంతోషకరంగా ఉందని బస్సును బిజెపి ఆరో వార్డు క్యాండిడేట్ అభ్యర్థి రజిత శ్రీనివాస్ రెడ్డి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో అనేక సమస్యలు ఉన్నయని



గ్రామం మీదుగా సికింద్రాబాద్ కు బస్సు కావాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ అడగగానే వెంటనే గ్రామానికి బస్సును పంపడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి తన ప్రత్యేక నిధుల నుండి సీసీ రోడ్లకు డ్రైనేజీలకు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులమంతా ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చరవాణి లో రఘునందన్ రావు మాట్లాడుతూ... దుబ్బాక



మున్సిపాలిటీ ని మరింత అభివృద్ధి చేసే దిశలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ప్రతి ఒక్కరు పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూర్తి దామోదర్ రెడ్డి, మద్దుల అరుణ్ రెడ్డి, పూర్మ కరుణాకర్ రెడ్డి, మూర్తి బాబు రెడ్డి ,దుప్పేట స్వామి, పిట్ల రాజయ్య, పిట్ల హరీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ సాగు

## విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

● కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, జూన్ 18 ,(ప్రజాజ్యోతి): జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలో నిర్వహించిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రోగ్రెస్--2026-27 సమీక్షా సమావేశంలో ఆమె






మాట్లాడారు. రైతులతో సమన్వయం పెంచి భూముల క్లీనింగ్, పిట్ మార్కింగ్, పిట్టింగ్ పనులను వేగవంతం చేయాలని, నెలాఖరులోగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్‌తో పాటు పండ్లు, పూలు, కూరగాయల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు రైతులకు అందేలా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి అర్హ రైతు నమోదయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉన్న పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫామ్ పాండ్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో విత్తనాల నిల్వల సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన గ్రామాల అధికారులను కలెక్టర్ అభినందించారు.

## బాక్సింగ్‌లో మెరిసిన గుర్రం మోక్ష

● రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకం
● మునిగడప విద్యార్థినికి గ్రామం నుంచి అభినందనల వెల్లువ




గజ్వేల్ జూన్ 18 (ప్రజా జ్యోతి): హైదరాబాద్‌లోని షాద్‌నగర్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-15 బాలికల బాక్సింగ్ పోటీల్లో సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన విద్యార్థిని గుర్రం మోక్ష ప్రతిభ చాటింది. ఈ పోటీలో అద్భుత ఆటతీరును ప్రదర్శించిన మోక్ష కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. నిరుపేద కుటుంబానికి చెందిన మోక్ష క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర స్థాయిలో పతకం సాధించడం విశేషం. ఆమె సాధించిన విజయంపై గ్రామంలో మోక్షను గ్రామ యువకులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారని, మోక్ష విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రభుత్వం, క్రీడా సంఘాలు ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించిన మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## అభివృద్ధి నిధుల మంజూరు పట్ల ఎంపీకి కృతజ్ఞతలు

● చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్

తొగుట, జూన్ 18 (ప్రజాజ్యోతి): దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవని రఘునంద రావు కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తొగుట మండలం చందాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కి రెండు కోట్ల ఒక లక్ష రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, సీసీ రోడ్లు, డ్రైనేజీల ఉపయోగపడే విధంగా ఈ నిధులను ఉపయోగం చేస్తామని, ఎంపీ ఆధ్వర్యంలోనే తొగుట మండలంలోని చందాపూర్, వరదరాజుపల్లి గ్రామాలకు ఎనిమిది లక్షలు చొప్పున, ఎల్.బంజేరుపల్లి గ్రామానికి ఐదు లక్షల నిధులు విడుదల చేసినందుకు చాలా సంతోశంగా ఉదన్నారు. ఎంపీ కృషి వల్లనే నేడు పల్లెలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని, రాబోయే రోజుల్లో తొగుట లోని ప్రతి గ్రామానికి కూడా డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం వల్లనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, సిసి రోడ్లు, డ్రైనేజీ, గ్రామపంచాయతీ భవనాలను అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కేంద్ర నిధులను వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడుస్తున్న గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.



## వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

- మెనూ ప్రకారమే భోజనం ఏర్పాటు చేయాలి
- మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలి
- మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**తాండూరు జూన్18 ప్రజా జ్యోతి :** విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అన్ని వసతి గృహాల్లో ప్రభుత్వం అనుసరించ మన్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారు లను ఆదేశించారు. గురువారం రోజు తాండూర్ మున్సిపల్ పరిధిలో పర్యటించిన కలెక్టర్ వివిధ అభివృద్ధి పనులతో పాటు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అన్ని వసతి గృహలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంతోపాటు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని ఆదేశించారు. గిరిజన, మైనారిటీ బాలికల సంక్షేమ వసతి గృహాలలోని వంట గదుల పరిశుభ్రత, నిత్యావసర సరుకుల నిల్వ చేసే గదిని పరిశీలించిన కలెక్టర్ గడువు తేదీ పూర్తయిన పలు రకాల సరుకులను వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు సెటిల్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిత్యం అందించే మంచినీటి సరఫరా కోసం మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకు నిర్మాణం పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు. మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ పార్కులో వివిధ పరికరాలను సమకూర్చి అభివృద్ధి పర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణ శివారులోని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. ఆకస్మిక తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, హౌసింగ్ డిఈ మహమ్మద్ ఖలీముద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ ఫౌండేషన్ ప్రాజెక్ట్


- బయో కంట్రోల్ ఏజెంట్లకిట్లను రైతులకు పంపిణీ
- విత్తన శుద్ధి విధానాలపై ప్రత్యేక సదస్సు
- కంది సాగులోఅనుసరించవలసిన మంచి వ్యవసాయ పద్ధతులు



**బషీరాబాద్ జూన్ 18 ప్రజాజ్యోతి :** ఎస్బిఐ ఫౌండేషన్ ప్రాజెక్టు పంటల ఆధారిత స్మార్ట్ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల కింద స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి తన నిబద్ధతలో భాగంగా, ఇక్రిశాట్ వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండలం లోని దామరచేడ్, గ్రామంలో కంది రైతులను పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల ద్వారా సాధికారులుగా తీర్చిదిద్దే ప్రత్యేక కార్యక్రమాన్ని ఇక్రి శాట్ ప్రతినిధులు రాజేంద్రప్రసాద్, గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ట్రైకోడెర్మా, సూడోమోనాస్, రైజోబియం మరియు ఫాస్ఫేట్ కరిగించే బ్యాక్టీరియా వంటి జీవ నియంత్రణ కారకాల (బయోకంట్రోల్ ఏజెంట్లు) కిట్లను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే విత్తన శుద్ధి విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి, వాటి ప్రయోజనాలను వివరించారు. కంది పంటలో ప్రారంభ దశ వ్యాధులను సమర్థవంతంగా నివారించే మార్గాలను రైతులకు అవగాహన కల్పించారు. అదనంగా, కంది సాగులో అనుసరించాల్సిన మంచి వ్యవసాయ పద్ధతులు గురించి కూడా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు పురుగులు మరియు వ్యాధుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన జ్ఞానం మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడంతో పాటు, రసాయనిక పురుగుమందులపై ఆధారపడటాన్ని తగ్గించి, పంట దిగుబడులను పెంచుకోవడం, నేల సారాన్ని మెరుగుపరచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు.జీవ నియంత్రణ కారకాల కిట్ల పంపిణీ ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ రైతులు ,గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు

- స్ఫూర్తిని కొనసాగిద్దాం... భవితకు బంగారుబాటలు వేద్దాం...
- ఆరుట్లలో సీఎం పర్యటన విజయవంతంపై ఎమ్మెల్యే మల్ రెడ్డి అభినందనలు...
- ప్రభుత్వ సంకల్పానికి తల్లిదండ్రులు అండగా నిలువాలి..
- అభివృద్ధి నిరోధకుల గురించి పట్టించుకోవద్దని సూచన....





**ఇబ్రహీంపట్నం జూన్ 18 ప్రజాజ్యోతి :** ఆరుట్లలో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తిని ఇకపై కూడా కొనసాగిస్తూ.... మన పిల్లల భవిష్యత్తుకు బంగారుబాటలు వేద్దామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సీఎం చొరవతో యుద్ధప్రాతిపదికన స్కూల్ నిర్మాణం పూర్తయిందని.... ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్కూల్ నిర్వహణ, భోదన, పిల్లలకు సదుపాయాలు, ఉత్తమ ఫలితాల విషయంలో ఎక్కడా తగ్గకుండా పాఠశాలను ఆదర్శంగా నిలపాలని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంపై ఎమ్మెల్యే మల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యాకమిషన్ ఛైర్మన్, సభ్యులకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఉన్న ఆరుట్లకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చిందని, సీఎం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరముందన్నారు. విద్యార్థులే ఆస్తిగా ప్రజాప్రభుత్వం భావిస్తూ....

విద్య, క్రీడలు, స్కిల్స్, ఇలా అన్ని విషయాల్లో వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రభుత్వ సంకల్పానికి తల్లిదండ్రులంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిని చూసి కడుపు మంటతో అభివృద్ధి నిరోధకులు లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని, అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరంలేదని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. గొప్ప సంకల్పంతో పిల్లల భవిష్యత్తు కోసం నిర్మించిన స్కూల్ నిర్మాణంపై కూడా వారు చేస్తున్న ఆరోపణలు వారి కుళ్లు రాజకీయాలకు నిదర్శనంగా మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.

# మల్లేమోనిగూడలో భారీ పోలీసు కార్డన్ సెర్చ్..

**49 వాహనాలు, 39 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం**







**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం మల్లేమోనిగూడ గ్రామంలో పోలీసులు నిర్వహించిన భారీ 'కమ్యూనిటీ కాంటాక్ట్' (కార్డన్ అండ్ సెర్చ్) కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాహనాలు, అక్రమ మద్యం స్వాధీ నం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో గురువారం తెల్లవారుజామున నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో సుమారు 160 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు సరైన పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 39 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 31 మందిపై చలాన్లు నమోదు చేసి రూ.12,245 జరిమానా విధించారు. అనుమానాస్పద వ్యక్తులను పాప్ లాన్ డివైస్ ద్వారా తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే ఈ ముందస్తు తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు. కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా, ఈ సందర్భంగా పోలీస్ అధికారులు గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో యువతను పట్టి పీడిస్తున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బాల్య వివాహాల నిర్మూలన, పోక్సో చట్టం, మహిళల భద్రత, ఆస్తిపాస్తుల రక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన రహదారి భద్రత నియమాలపై ప్రజలకు, యువతకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ కొండల్ రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, పరిగి సబ్ డివిజన్ ఎస్ఐలు, క్యూ ఆర్ టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల ఇంటికి కళ్యాణ లక్ష్మి పథకం వరం



- మహిళల సంక్షేమం కోసమే అనేక పథకాలు
- 164 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే
- ఓటర్ల జాబితాలో అరులైన వారిని చేర్పించాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జూన్ 18 ప్రజా జ్యోతి :** ఆడపిల్లల ఇంటికి కలల లక్ష్మీ షాదీ ముబారక్ పథకం వరం లాంటిదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 164 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 64 లక్షల19వేల ,024 రూపాయల విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు నేరుగా ఎవ్వరి ప్రమేయం లేకుండానే లబ్ది పొందే అవకాశం ఉందని చెప్పారు.ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉండటంతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. అంతే కాకుండా మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మని గుర్తు చేశారు.సంక్షేమ పథకాల అమలులో రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల జూన్ 25 నుంచి సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం కానుందని, అర్హులైన ఓటర్లందరూ కూడ పాల్గొని అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి ,ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, స్థానిక ఎంపీడీవో విశ్వ ప్రసాద్, సర్పంచ్ లు మున్సిపల్ కౌన్సిలర్ లు,రెవిన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం





- గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టీఆర్ఆర్
- న్యామత్‌నగర్, రాఘవపూర్‌లో లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి మునిసిపాలిటీ పరిధిలోని న్యామత్‌నగర్‌లో సుశీల-సురేందర్ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పరిగి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే టీఆర్ఆర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఆనందాన్ని పంచుకుని వారికి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షిద్దాం

- మానవ మనుగడను కాపాడేది చెట్లే
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు జూన్ 18 ప్రజా జ్యోతి :** మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే అలవాటు చేసుకుని నాటిన ప్రతి ఒక్కరు సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. మనుషులకు జీవకోటికి ప్రాణవైపును అందించే చెట్లను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఎన్నో తరాల కింద నాటిన చెట్ల ద్వారా వచ్చే వాయువుతోనే మనం జీవించగలు గుతున్నామంటే అది మనం అంద రం కూడా ఆదర్శంగా తీసుకోవా లని అన్నారు. వన సంరక్షణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఊరిలో పొలం కట్లపైన మొక్కలు నాటే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు నాటిన ఈ మొక్కలు ముందు తరాలకు ప్రాణవాయువును అందించి చెట్లుగా దర్శనమిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నిరజబాల్ రెడ్డి, వై చైర్మన్ అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మల్ రెడ్డి, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అభిబ్ లాల, ఫారెస్ట్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# శుభ్రతలో విస్మరించే ప్రదేశాలపై డైసన్ అధ్యయనం



**హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** ఇళ్లలో పరుపులు, కర్టెన్లు, గోడలు, బ్లైండ్స్, పెంపుడు జంతువుల బాస్కెట్లు, కిటికీ అంచులు వంటి ప్రదేశాలను చాలామంది శుభ్రం చేయడం లేదని డైసన్ గ్లోబల్ డస్ట్ స్టడీ-2023 వెల్లడించిందని డైసన్ మైక్రోబయాలజీ విభాగం లీడ్ రీసెర్చ్ సైంటిస్ట్ డెన్నిస్ మాథ్యూస్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత్‌లో 42 శాతం మంది దుమ్ము కనిపించినప్పుడే శుభ్రపరిచేందుకు మొగ్గు చూపుతున్నట్లు అధ్యయనంలో పేర్కొన్నారు. 63 శాతం మంది భారతీయులు పరుపుల శుభ్రతను, 68 శాతం మంది కర్టెన్లు, గోడలు, బ్లైండ్స్ శుభ్రతను, 39 శాతం మంది పెంపుడు జంతువుల బాస్కెట్ల శుభ్రతను విస్మరిస్తున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 49 శాతం మంది కిటికీ అంచులను శుభ్రం చేయడం లేదన్నారు. హౌస్ డస్ట్ మైట్స్, అలర్జీ కారకాలు, సూక్ష్మ ధూళి ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున ఈ ప్రదేశాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని సూచించారు. డైసన్ వి12ఎస్ డిటెక్ట్ స్లిమ్ సబ్‌మెరైన్, డైసన్ కాంబినేషన్ టూల్, ఎక్స్‌టెన్షన్ వాండ్, డైసన్ హెయిర్ స్క్రూ టూల్, క్రీవైస్ టూల్ వంటి ఉపకరణాలు చేరుకోవడం కష్టమైన ప్రదేశాల శుభ్రతకు ఉపయోగ పడతాయని తెలిపారు.

## రైలు క్రిందపడి వ్యక్తి ఆత్మహత్య



**బషీరాబాద్ జూన్ 18 ప్రజాజ్యోతి :** రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాండూర్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తేది18 నాడు సమయం 03:00 ఏఎం గంటల సమయంలో ఏ,రాము తండ్రి చంద్రప్ప, 35 సంవత్సరాలు, మాణిజ్ నగర్, తాండూర్, అనారోగ్య కారణాలచే తాండూర్ రైల్వే స్టేషన్ యార్డ్ నందు రైలు బండి క్రింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని రైల్వే పోలీస్ తెలిపారు.

## నిరుద్యోగులను అణగదొక్కడమే ఇందిరమ్మ ప్రజా పాలననా

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి,మేకల రాఘవేందర్ యాదవ్
- 20వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే
- బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**కొత్తూర్ జూన్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగ యువతను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, నిరంకుశత్వానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి,మేకల రాఘవేందర్ యాదవ్ అన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా 5000 కాదు- 20వేల ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమం నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి,మేకల రాఘవేందర్ యాదవ్ లను ఈరోజు ఉదయం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఒకే ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 'మెగా నోటిఫికేషన్లు', జాబ్ క్యాలెండర్' అంటూ కోతలు కోసి,నిరుద్యోగ యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతోందని శివ చారి, మేకల రాఘవేందర్ యాదవ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 20 వేలకి పైగా పోలీస్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, కేవలం 5 వేల పోస్టులతో చేతులు దులుపుకోవాలని చూడటం అన్యాయమన్నారు.

## దివ్యాంగులు చట్టపరమైన హక్కులు రిజర్వేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి


- దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులు
- బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ గాంధీబొమ్మ కమ్యూనిటీ హాల్‌లో జిఎల్ఆర్ఏ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కులు, చట్టాలు, వారి అధికారాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీం దర్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులని, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన హక్కులు, రిజర్వేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దివ్యాంగుల అభివృద్ధి, సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దివ్యాంగులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని, తమ హక్కుల పరిరక్షణ కోసం చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల సానుభూతితో కాకుండా గౌరవభావంతో వ్యవహరించాలని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు మొహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, వెంకటేష్ గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, చింతల జ్యోతి, సందీప్ సోషల్ వర్కర్ మెఘులత ఎన్‌పిఆర్‌డి సంస్థ అధ్యక్షులు వెంకట్, సంస్థ ప్రతినిధులు, తోపాటు జీపీ సబితా రాణి, కో ఆర్డినేటర్ ఆర్. సతీష్, అసిస్టెంట్ ఉమా, మల్లేష్, కమ్యూనిటీ వాలంటీర్లు, దివ్యాంగుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించిన నిర్వాహకులను రవీందర్ రెడ్డి అభినందించారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడటం విద్యార్థి నాయకులుగా మా బాధ్యత

బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ (వి) ఆధ్వర్యంలో ఎలాంటి ధర్నా, ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వనప్పటికి పోలీసులు కూకట్ పల్లి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ ని అక్రమంగా గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ (వి) ఎలాంటి ధర్నాలు లేదా ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వనప్పటికీ, ముందస్తు జాగ్రత్తల పేరుతో పోలీసులు ఈ చర్యకు పాల్పడటాన్ని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష విద్యార్థి సంఘాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడటం విద్యార్థి నాయకులుగా మా బాధ్యత అని ప్రకటించారు.

## ఏరువాక... ఏడు సలహాలు



**గుడిహత్నూర్ జూన్ 18, (ప్రజా జ్యోతి) :** వాన కాలం వ్యవసాయ సీజన్ సమీపించింది. ఈ సీజన్ లో రైతులు అనుసరించాల్సిన ప్రధాన అంశాలపై వ్యవసాయ శాఖ గత నెలలో నిర్వహించిన రైతు వారోత్స వాలు, అలాగే గ్రామ సభల ద్వారా విస్తృతంగా అవ గాహన కల్పించింది. రైతులను చైతన్యం చేసింది. ముఖ్యంగా ఏడు అంశాలపై అవగాహన కల్పించి, వీటిని పాటించాలని వ్యవసాయ అధికారులు సూచించారు.

**పాటించాల్సిన పద్దతులు.. :** పంటల అవశేషాలను కాల్చడం వల్ల నష్టమే ఎక్కువ జరుగుతుంది. భూసారం తగ్గడంతో పాటు వాయు కాలుష్యం పెరుగుతుంది. పంటలకు ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు నశిస్తాయి. అందువల్ల పంట వ్యర్థాలను కలియదున్నాలి. – నాణ్యమైన విత్తనాలనే కొనుగోళ్లు చేయాలి. బిల్లులను డీలర్ల నుంచి తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలి. – రసాయన రహిత, సేంద్రీయ విధానాలను అనుసరించాలి. జీవామృతం, ఘన జీవామృతం వంటి జీవపదార్థాలను వాడాలి. – తప్పని సరిగా రైతు రిజిస్ట్రులో నమోదు చేసు కోవాలి. ఈ విశిష్ట గుర్తింపు వల్ల ప్రభుత్వ పథకాలు, రాయితీలు, రుణాలు పొందడం సులభతరం అవు తుంది. – ఒకటి లేదా రెండు పంటల సాగు పైనే దృష్టి సారిం చొద్దు. పంటల వైవిధ్యాన్ని అనుసరించాలి. దీని వల్ల సుస్థిర ఆదాయం పెరగడమే కాకుండా భూసారం మెరుగుపడుతుంది. చీడ పీడలు, తెగుళ్ల దాడి తగ్గుతుంది. – యూరియా అధిక వినియోగంతో భూసారం దెబ్బ తింటుంది. తగిన మోతాదులోనే వాడాలి. నానో యూరియా తక్కువ మోతాదుతో ఎక్కువ ఫలితం లభిస్తుంది.

– పచ్చిరొట్ట ఎరువుల వినియోగం అవసరం. జీలుగ, జనుము, పిల్లి పెసర పచ్చిరొట్ట పైర్లను ప్రధాన పంటల సాగుకు ముందు సేద్యం చేస్తే భూసారం పెరుగుతుం ది. సేంద్రీయ పదార్థం పెరిగి, నేల నిర్మాణంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. రసాయన ఎరు వుల అవసరం తగ్గుతుంది. వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై అందిస్తోంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## బీసీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రెన్యువల్ చేసుకోవాలి

**– జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 18, (ప్రజాజ్యోతి) :** బీసీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రెన్యువల్ చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల రెన్యువల్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం త్వరలోనే అందించనుందని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తు పత్రాల జిరాక్స్ కాపీలను సంక్షేమ శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ కోసం అభ్యర్థులు బీసీ కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ వివరాలన్నింటినీ ఆన్ లైన్లో ఖచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ఉపకార వేతనాలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం నేరుగా శాఖ కార్యాలయాన్ని సందర్శించవచ్చున్నారు. మరింత సమాచారం కొరకు, సందేహాల నివృత్తి కొరకు 9849290043 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు.

## నీట్ పరీక్షకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

**– పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న నీట్ రీ-ఎగ్జామినేషన్ నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి గురువారం పరిశీలించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడ చేపట్టిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పరీక్షకు అధిక సంఖ్యలో మహిళా అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున బందోబస్తు విధుల్లో మహిళా పోలీసు సిబ్బంది, మహిళా హోంగార్డులను అధిక సంఖ్యలో నియమించ నున్నట్లు తెలిపారు. మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియ, సమాధాన పత్రాలను సురక్షితంగా తిరిగి డిపాజిట్ చేయడం వంటి ప్రక్రియలకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీట్ రీ-ఎగ్జామినేషన్‌ను పూర్తిస్థాయిలో సురక్షితంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు జిల్లా యంత్రాంగంతో సమన్వయంగా పనిచేస్తారని సీపీ తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ రీ-ఎగ్జామినేషన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. గతంలో జరిగిన ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన కారణంగా ఈ రీ-ఎగ్జామినేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మంచిర్యాల జిల్లాలో మొత్తం 1,204 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా, వారి కోసం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోని ప్రతి గదిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా, పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియలను నిర్దేశిత నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో కూడా నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లే, ఈసారి కూడా పోలీసు శాఖ, పరీక్ష నిర్వహణ సంస్థ, విద్యాసంస్థల సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో నీట్ రీ-ఎగ్జామినేషన్‌ను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పోలీసు అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆదివాసి ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించం

**– బెంజ్ కారు మూడు కోట్లు ఉంటుందా, ఫ్రెండ్ వాహనంలో వస్తే తప్పు – విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ శ్రేణుల వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 18 (ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యే ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి బాటలో నడుస్తు ప్రజల మనిషిగా ఎదుగు తున్న ఆదివాసిఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జుపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గొర్రె గంగాధర్ లు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ నుండి బయలుదేరిన ఆయన కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించే కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వస్తున్న సందర్భంలో కారు ఇబ్బందికర పరిస్థితి కలగడం వల్ల తన ఫ్రెండ్ బెంజ్ కారులో వచ్చి నందుకు ఇంత రాద్ధాంతం చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు పోరు బాటనుంచి ఇందిరమ్మ ఇంట్లో నివసించి ఈ స్థాయికి ఎదిగిన ఎమ్మెల్యేకు ఆర్భాటాలు అవినీతి అక్రమాలతో సంబంధాలు లేవని అన్నారు బెంజ్ కారు ధర మూడు కోట్లుగా పరిగణించడం అవివేకానికి నిదర్శమని అసలు బెంజ్ కారు ధర 50 లక్షల లోపే ఉంటుందని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు ఎమ్మెల్యే ఆదివాసి కాబట్టే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వేరే సామాజిక వర్గానికి తగిన వ్యక్తి అయితే ఇలా చేసేవారని ప్రశ్నించారు మునుముందు ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే పరోక్షంగా ప్రత్యక్ష చర్యలు తీసుకొని ఆరోపణ చేస్తున్న వారిని రోడ్డుకి ఈడుస్తామని హెచ్చరించారు విలేకరుల సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రాజు నాయక్ పోలంపల్లి సచిన్ కుమార్ నాయకులు గుడాల రాజన్న మధిరే సత్యనారాయణ బిక్కీ రాజన్న జమాల్ కురేసి శేషాద్రి బాలసశీకుల రాజేందర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు సోషల్ మీడియాలో సృష్టించిన ప్రతిపక్షాలవిష ప్రచారాన్ని తిప్పి కొట్టారు

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 18, (ప్రజాజ్యోతి) :** బాసరలో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం బాసర పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పాత పుష్కర ఘాట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లను భక్తులకు కనువిందుగా ఉండేలా సుందరీకరించాలని, కళ్యాణ కట్ట, పిండ ప్రదాన వేదికలు, దుస్తులు మార్చుకునే గదులను తక్షణమే నిర్మించాలని సూచించారు. చేపట్టే ప్రతి నిర్మాణ పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఘాట్ల సమీపంలో భక్తులకు తాగునీటి కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై కూడా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, బాసర ఆలయ ఈవో అంజనా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంబారా అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంతో పాటు దుస్తుల పంపిణీ


**– చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంక్షేమమే ధ్యేయం**



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జూన్ 18 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబారా గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వస్తువులు, దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ చేతుల మీదుగా చిన్నారులు, గర్భిణీలు మరియు బాలింత మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార పదార్థాలను పంపిణీ చేయడంతో పాటు అంగన్వాడి చిన్నారులకు నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఉప్మా రవ్వ, మురుకులు, బియ్యం, గుడ్లు, పల్లి పట్టీలు తదితర పోషకాహార వస్తువులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడిలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు దుస్తులు అందజేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంత ముఖ్యమో, వారి సంరక్షణకు అవసరమైన సదుపాయాలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు తల్లి-శిశు సంక్షేమానికి కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాడే సంతోష్, పంచాయతీ కార్యదర్శి దుర్గం ధర్మయ్య, అంగన్వాడి టీచర్లు సువర్ణ, సరిత, అంగన్వాడి ఆయా, ఇతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, పోషకాహార వస్తువులు మరియు దుస్తులు అందుకున్న లబ్ధిదారులు, చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వం, గ్రామ పంచాయతీ మరియు అంగన్వాడి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

## అక్క పెల్లి గూడ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు క్లోజ్



### పాఠశాల ముందర నో అడ్మిషన్ బోర్డు

**జన్నారం, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** ఒకప్పుడు ప్రైవేట్ పాఠశాలల ఎదుట నో అడ్మిషన్ బోర్డు కనిపించేది కానీ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల ఎదుట నో అడ్మిషన్ బోర్డు పెట్టడం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల బోధనకు నిదర్శనం. ఒకపక్క ప్రైవేట్ పాఠశాలల వారు అడ్మిషన్ల కోసం గ్రామాల్లో తిరుగుతూ ఉంటే మరో పక్క ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో నిండిపోయింది. పాఠశాలలు ప్రారంభమైన నాలుగు రోజులకే జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అక్క పెల్లి గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 125 మంది విద్యార్థులు చేరారు. గత సంవత్సరం 250 మంది విద్యార్థులు ఉండగా, ఈ సంవత్సరం 125 మంది విద్యార్థులు చేరడంతో ఆ సంఖ్య ప్రస్తుతం 375 మంది విద్యార్థులకు చేరుకుంది. ఉత్తమ ఫలితాలు, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న నేపత్యంలో మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలలో చేరడంతో గురువారం రోజున ఆ పాఠశాల ముందు నో అడ్మిషన్ అని బోర్డు పెట్టారు.

**దాతల సహకారంతో డిజిటల్ క్లాస్ లు :** ప్రీ ప్రైమరీ తరగతి గదిలో దాతల సహకారంతో ఏసి, ప్రతి తరగతి గదిలో టీవీలు, డెస్క్ బెంచీలు, మినరల్ వాటర్ ప్లాంట్ అలాగే దిక్సూచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎన్ ఆర్ఐ భూముల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాసులు నిర్వహిస్తుండడం ఆ పాఠశాల ప్రత్యేకత. అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 25 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడంతో ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం గత ఏప్రిల్‌లో 25 లక్షల మంజూరు చేశారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా లక్ష్యం ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తోనే ఇదంతా సాధ్యమని అన్నారు. తమ పాఠశాలలో 13 గ్రామపంచాయతీలోని విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారని తెలిపారు మంజూరైన అదనపు గదుల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని కోరారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో జిలుగులా పంపిణీ

**ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం**



**ఖానాపూర్ జూన్ 18 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ ప్రాథమిక వ్యవసాయ కమిటీ(పిఎసిఎస్) ఆధ్వర్యంలో జిలుగుల పంపిణీ కార్యక్రమాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సకాలంలో జీలుగులు వేసుకోవాలని కోరారు. జిలుగులు భూసారాన్ని గణనీయంగా పెంచేసేంద్రియ ఎరువని అన్నారు నీటితో పాటు ఈ జీలుగా నత్రజని సైతం పెంచుతుందని తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిల్ శంకర్ పట్టణ అధ్యక్షులు గొర్రె గంగాధర్ పాక్స్ డైరెక్టర్ కామోజీ స్వరూప రాణి, బిక్కి రాజన్న జమాల్ కురిసి అమానుల్లా ఖాన్ జన్నారం శంకర్ బాల సంకుల రాజేందర్ శ్రీపాద శేషాద్రి గుడిమందుల శ్రీహరి ములుగురు శ్రీహరి లతోపాటు పిఏసిఎస్ సీఈఓ అన్నపూర్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**– బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచన**
**– ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలి: సర్పంచ్ పోచయ్య**



**ఆసిఫాబాద్, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ మండలంలోని రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ చెక్‌పోస్ట్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ బుర్స పోచయ్య, ఉపసర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డు సభ్యుడు నానయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోచయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను విద్యార్థులు జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి, ఏఎన్ఎం కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాలేరామ్, ఉపాధ్యాయురాలు శ్రీలత, అంగన్‌వాడీ టీచర్ సునీత, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పీఎం సామ్రాట్



**జన్నారం, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం 108 అంబులెన్స్‌ను పీఎం సామ్రాట్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని పరికరాలు, మందులను పరిశీలించి, అప్రమత్తంగా ఉండడం తదితర సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల ప్రజలు 108 సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో 108కు వెంటనే ఫోన్ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో 108 సిబ్బంది ఈఎంటి జె.రమేష్, పైలట్ హరీష్ కుమార్ పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం (జూన్ 19)

**– అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధిపై విజయం సాధించవచ్చు**




**మంచిర్యాల, 18, జూన్ (ప్రజాజ్యోతి) :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. సికిల్ సెల్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడం, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, అలాగే వ్యాధి నివారణ చర్యలను ప్రోత్సహించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ప్రజల్లో ఈ వ్యాధిపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. సికిల్ సెల్ అనేది మన రక్తంలో వచ్చే తీవ్రమైన వంశపారంపర్య సమస్య. సాధారణంగా మన రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రంగా, మెత్తగా ఉండి రక్తనాళాల్లో సులభంగా ప్రవహిస్తాయి. అయితే ఈ వ్యాధి ఉన్నవారిలో ఎర్ర రక్త కణాలు గట్టిపడి వంకరగా మారి కొడవలి ఆకారంలోకి వస్తాయి. ఈ మార్పుల వల్ల రక్తప్రసరణలో ఆటంకాలు ఏర్పడి శరీర భాగాలకు సరైన స్థాయిలో ఆక్సిజన్ అందదు. ఇది ఒకరి నుంచి మరొకరికి అంటుకునే వ్యాధి కాదు. తల్లిదండ్రుల నుంచి పిల్లలకు జన్యువుల ద్వారా సంక్రమించే వంశపారంపర్య సమస్య. తల్లి, తండ్రి ఇద్దరిలోనూ సికిల్ సెల్ లక్షణాలు ఉంటే పిల్లలకు ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వంకరగా మారిన కొడవలి ఆకారంలోని రక్త కణాలు రక్తనాళాల్లో అడ్డుపడడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు సరైన రక్తప్రసరణ జరగదు. దీనివల్ల చేతులు, కాళు , కీళ్లు, కడుపులో తీవ్రమైన నొప్పులు వస్తాయి. అలాగే ఎర్ర రక్త కణాలు త్వరగా నశించడం వల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన నీరసం, అలసట, ఆయాసం వంటి సమస్యలు వస్తాయి. కాలేయం, ప్లీహం, మూత్రపిండాలు వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంటుంది. పిల్లల్లో ఎదుగుదలలో లోపాలు ఏర్పడే అవకాశం ఉంది. రోగులకు రక్తహీనత ఎక్కువైనప్పుడు తరచూ రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉంటుంది. రక్తం ఎక్కించే సమయంలో ల్యూకోసైట్ ఫిల్టర్లను ఉపయోగించడం వల్ల జ్వరం, అలర్జీలు, రక్తం పడకపోవడం వంటి సమస్యలను నివారించవచ్చు. అలాగే తరచూ రక్తం ఎక్కించుకోవడం వల్ల శరీరంలో ఐరన్ శాతం ప్రమాదకర స్థాయిలో పెరిగి "ఐరన్ ఓవర్లోడ్" సమస్య ఏర్పడుతుంది. దీనివల్ల గుండె, కాలేయం దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యను తగ్గించేందుకు ప్రత్యేక మందులు, ఇంజెక్షన్ల ద్వారా చికిత్స అందిస్తారు. సికిల్ సెల్ మరియు తలసేమియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తదాతల సహకారం అత్యంత అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. తరచూ రక్తం అవసరమయ్యే రోగుల కోసం యువత, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరుతున్నారు. ఒక వ్యక్తి చేసే రక్తదానం అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా అరుదైన రక్త గ్రూపులు కలిగిన వారు తమ వివరాలను రక్తదాతల జాబితాలో నమోదు చేసుకోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ఉపయోగపడుతుందని తెలిపారు. సికిల్ సెల్ వ్యాధిని పూర్తిగా నయం చేయగల ఏకైక చికిత్స బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్. అలాగే పెళ్లికి ముందు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవడం, దంపతులిద్దరికీ ఈ లోపం ఉంటే గర్భధారణ సమయంలో ప్రత్యేక పరీక్షలు చేయించుకోవడం ద్వారా పుట్టబోయే శిశువుకు వ్యాధి ఉందో లేదో ముందుగానే గుర్తించవచ్చు. సరైన అవగాహన, ముందస్తు పరీక్షలు మరియు సరైన చికిత్స ద్వారా సికిల్ సెల్ బాధితులు కూడా సాధారణంగా, ఆనందంగా జీవించవచ్చని, ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని , తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం మొబైల్ నంబర్: 9849643083 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# యోగ పై అవగాహన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జూన్ 21 న నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రోటోకాల్ ప్రకారము గురువారం ఉదయం 6:00 గంటలకు ఖమ్మం నగరం లో గల ఆయుష్ మూడు విభాగాలు ఆయుర్వేద,హోమియో, యునాని వైద్యాశాలాలలో పనిచేస్తున్నటువంటి యోగా ఇంస్ట్రక్టర్లు ఎన్ .శ్రీకాంత్,టి .ప్రసన్న, ఎల్ ఝాన్సీ లక్ష్మి, ఎస్ లెనిన్,సంధ్యారాణి ఈ కార్యక్రమాన్ని గొల్లగూడెం రోడ్ పబ్లిక్ పార్క్ నందు





నిర్వహించి అక్కడకి వచ్చిన ప్రజలకి యోగా యొక్క ఉపయోగాల గురించి వారికి అవగాహన తెలిపి అదేవిదంగా జూన్ 21 న ఖమ్మం నగరం లో సర్దార్ స్టేడియంలో నిర్వహించే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమం లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ కూరాకుల వలరాజు,స్థానిక లీడర్ సింహాద్రి యాదవ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

### డెంగ్యూ, మలేరియా
## నియంత్రణకు సమిష్టి చర్యలు అవసరం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రామారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురువారం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఖమ్మం, న్యూ కలెక్టరేట్, కార్యాలయంలోని తన ఛాంబర్లో ప్రోగ్రాం ఆఫీసర్లు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఎస్ ఓ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో డెంగ్యూ, మలేరియా మరియు ఫైలేరియా వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటి తొలగింపు,యాంటీ లార్వా చర్యలు, ప్రతి మంగళవారం ,శుక్రవారం డ్రై డే పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న స్టాప్ డయేరియా క్యాంపైను మరింత సమర్థవంతంగా అమలు చేసి,ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్,జింక్ టాబ్లెట్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ నెల 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ( ఎన్డిడి) కార్యక్రమానికి సంబంధించి



పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలతో సమన్వయం చేసుకొని అర్హులైన పిల్లలందరికీ ఆల్ బెండజోల్ మాత్రలు అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.మాతా–శిశు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణుల ఎర్లీ రిజిస్ట్రేషన్ కనీసం నాలుగు ఏ ఎన్ సి చెక్ అప్స్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం డా. డి. రామారావు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,బాలాజీ నగర్ ను సందర్శించి, వైద్య సేవలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులను స్వయంగా పరీక్షించి,ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వైద్యులు, సిబ్బందికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్య శాఖకు చెందిన ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బిందు డాక్టర్ మోతియా డాక్టర్ ప్రదీప్ డాక్టర్ ప్రతాప్ సంపత్ డాక్టర్ ప్రవీణ డాక్టర్ ఎల్ గోపాల్ రెడ్డి ఎస్ ఓ పి వీరయ్య డాక్టర్ అరుణాదేవి డిపిఓ దుర్గ డెమో సుబ్రమణ్యం,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ) తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఫోర్‌వే పనులు ఎప్పుడు పూర్తవుతాయి?
## పెరుగుతున్న గ్రామస్తుల ఆందోళన

- దుమ్ము ధూళి, కంకర రాళ్లతో పెరుగుతున్న ప్రజల ఇబ్బందులు
- నోటీసులిచ్చామని అధికారులు.. బిల్లులు వస్తే చేస్తానంటున్న కాంట్రాక్టర్
- కారణాలు ఏవైనా భరిస్తోంది మాత్రం ప్రజలే
- రోడ్డు దిగ్బంధనానికి సిద్ధమవుతున్న అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు





అన్నపురెడ్డిపల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి):

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఫోర్‌వే రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మే 4వ తేదీ నుంచి పనులు మందగించి దాదాపు నిలిచిపోయినా ఇప్పటి వరకు పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ధూళి, కంకర రాళ్లు, అసంపూర్తి డ్రైనేజీలు, ప్రమాదకరంగా మారిన రహదారి కారణంగా ప్రజల ఆందోళన రోజురోజుకు పెరుగుతోందని చెబుతున్నారు. రోడ్డుపై వేసిన కంకరపై వాహనాలు వేగంగా వెళ్లే సమయంలో రాళ్లు ఎగిసి పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు తగులుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలువురు బైక్‌దారులు అదుపు తప్పి కిందపడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని చెబుతున్నారు. రోడ్డుపై సరిపడా నీరు చల్లకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు దుమ్ము ధూళి ఎగసిపడుతూ ఇళ్లలోకి చేరుతోందని వాపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు పక్కన నివసించే కుటుంబాలు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. రోడ్డు నిర్మాణంతో పాటు చేపట్టాల్సిన డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో నిర్మించిన డివైడర్ ప్రాంతాల్లో పశువులు సంచరిస్తుండటంతో ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు అంటున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోందని చెబుతున్నారు.గతంలో ఇదే సమస్యపై గ్రామస్తులు ఆందోళన చేపట్టిన సమయంలో సంబంధిత అధికారులకు విషయం తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామ పెద్దలు గుర్తు చేస్తున్నారు. అయితే ఆ హామీలు అమలుకు నోచుకోలేదని, ఇప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందని అంటున్నారు.ఈ విషయమై అధికారులను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశామని చెబుతున్నారని, కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లులు విడుదల కాలేదని, బిల్లులు రాగానే పనులు పూర్తి చేస్తానని చెబుతున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు నోటీసుల గురించి చెబుతుండగా, కాంట్రాక్టర్ బిల్లుల గురించి చెబుతున్న పరిస్థితిలో సమస్య మాత్రం అలాగే కొనసాగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే పనులు పునఃప్రారంభించి పూర్తి చేయకపోతే అన్నపురెడ్డిపల్లి గ్రామ సరిహద్దుల్లో రహదారిని దిగ్బంధించి పెద్దఎత్తున ఆందోళన చేపట్టాలని గ్రామస్తులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గుత్తేదారులు స్పందించి పనులను వేగవంతం చేసి ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యేకు విశేష స్పందన

- ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డయల్ యువర్ ఎమ్మెల్యే రాగమయి
- ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి జూన్18(ప్రజా జ్యోతి)

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫోన్ ద్వారా నేరుగా ఎమ్మెల్యే తో మాట్లాడి తమ సమస్యలు, అభ్యర్థనలు, అభివృద్ధి అవసరాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ఇండ్ల పట్టాలు, రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, గృహ నిర్మాణాలు, విద్యా మరియు వైద్య రంగాలకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యనుఎమ్మెల్యే ఓర్పుగా విని, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే



పరిష్కార మార్గాలను సూచించగా, మరికొన్ని అంశాలపై పూర్తి వివరాలు సేకరించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించగా,



ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ని పలువురు అభినందించారు.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా పాలనకు ఇది నిదర్శనమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యే వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.

## నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి జూన్18(ప్రజా జ్యోతి)

నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాకల గూడెం గ్రామపంచా యతీలో గల సత్యనారాయణపురం ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లును, నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం కోసం ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తయిన ఇంటిని ఆమె ప్రారంభించి, యజమానులైన గుజ్జల సుజాత, రాంబాబులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, ఒక కుటుంబానికి ఇంటి నిర్మాణం పూర్తయితే సొంత ఇంటి కల ఆ ఆనందమే వేరుగా ఉంటుందని, ప్రతి ఒక్కరు పార్టీ అందించే అభివృద్ధి,సంక్షేమ



పథకాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థితిలో ఉండాలని కోరారు. అనంతరం అంగన్వాడి సెంటర్ పరిశీలించి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఫుడ్ మంచిగా అందిస్తున్నారా,అనేదానిపై పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు



భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ సునీత,ఉప సర్పంచ్ మాధవరావు, కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి శ్రీనివాసరావు, సుభాని,అప్పారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు,అంగన్వాడీ టీచర్లు యశోద,కుమారి, త్రివేణి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### నీటిపారుదల ప్రాజెక్టుల
## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- కమీషనర్, ఆర్ ఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ శివకుమార్
- జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్షించిన కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్ అండ్ ఆర్,ఇర్రిగేషన్ భూసేకరణ కమీషనర్ కె.శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు--పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు.భూసేకరణ, అటవీ అనుమతులు,పరిహారం చెల్లింపులు, పెండింగ్ కోర్టు కేసులు మరియు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా



చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమీషనర్ తెలిపారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షించాలని కమిషనర్ అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలో పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జవహర్ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 11 గ్రామాల్లో 193.15 ఎకరాల భూసేకరణ అవార్డ్ దశలో ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి 14వ ప్యాకేజి క్రింద 650.22 ఎకరాల భూ సేకరణ లో 623.02 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 15వ ప్యాకేజీకి సంబంధించి 198.13 ఎకరాల భూసేకరణ కు గాను అవార్డ్ పాస్ చేసి, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. ప్యాకేజి16 కు సంబంధించి 820.12 ఎకరాలకు గాను అవార్డ్ పాస్ చేసినట్లు, 796.13 ఎకరాలకు పరిహారం చెల్లింపులు పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మిగతా భూమికి పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్యాకేజి 6, 2, 1 లకు సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇర్రిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం,ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రయితులకు ఆధార్ నమోదు

- గుర్తింపు, గౌరవప్రద జీవనానికి కొత్త ఆశలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నిరాశ్రయులు, అనాథలు,మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తున్న అన్నం సేవా ఫౌండేషన్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం ఆశ్రయితుల జీవితాల్లో కొత్త ఆశలను నింపింది.గుర్తింపు,సంక్షేమ సేవల ప్రాప్తి,అలాగే కొందరికి కుటుంబాలతో పునరేకీకరణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి ఆదేశాలు,జిల్లా న్యాయ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు (ఇన్‌చార్జ్), జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జి.వి.మహేష్ నాథ్ మార్గదర్శకత్వంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి.దేవి మానస అన్నం సేవా ఫౌండేషన్‌ను సందర్శించి ఆశ్రయితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఆశ్రయితులలో చాలామందికి గుర్తింపు పత్రాలు లేకపోవడం వల్ల సంక్షేమ సేవలు, ఇతర ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా న్యాయ సేవా సంస్థ, జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆశ్రమంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.జిల్లా కలెక్టరేట్,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక శిబిరం నిర్వహణకు సహకరించారు.శిబిరంలో ఆశ్రయితుల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసి ఆధార్




నమోదు ప్రక్రియ చేపట్టారు.ఇప్పటికే గతంలో ఆధార్ పొందిన వారి వివరాలు గుర్తించబడితే వాటిని తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు.అటువంటి వివరాలు లభించిన పక్షంలో వారి అసలు గుర్తింపును నిర్ధారించి కుటుంబ సభ్యులను గుర్తించే అవకాశం ఉంటుంది. కుటుంబ వివరాలు లభించిన వారికి పునరేకీకరణ దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వివరాలు లభించని వారికి కొత్త ఆధార్ కార్డులు జారీ చేయనున్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి.దేవి మానస మాట్లాడుతూ,గుర్తింపు పత్రం అనేది కేవలం ఒక కార్డు మాత్రమే కాదు. సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తులకు అది గౌరవప్రదమైన జీవనం, సంక్షేమ సేవలు మరియు న్యాయ పరిరక్షణకు ద్వారంగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు.ఆధార్ నమోదు పూర్తయిన అనంతరం జాతీయ న్యాయ సేవా సంస్థ అమలు చేస్తున్న నిరాశ్రయులు, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు, సామాజికంగా విస్మరించబడిన వర్గాలు మరియు పేదరికంలో జీవిస్తున్న వారికి సంబంధించిన వివిధ న్యాయ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశ్రయితులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో గౌరవప్రదంగా జీవించే హక్కు కూడా అంతర్భాగమేనని,సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు గుర్తింపు, న్యాయ సహాయం మరియు సంక్షేమ అవకాశాలు చేరేలా చూడటం న్యాయ సేవా సంస్థల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ఏళ్ల తరబడి గుర్తింపు పత్రాలు లేకుండా, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియని పరిస్థితుల్లో జీవిస్తున్న పలువురు ఆశ్రయితులకు ఈ ఆధార్ నమోదు శిబిరం కొత్త ఆశాకిరణంగా మారింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, కుటుంబాలతో తిరిగి కలిసే అవకాశాలకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేయనుంది.

# వనమహోత్సవంలో పచ్చని అడుగులు

### మొక్కలు నాటి సందేశం ఇచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పి

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి): జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి గట్కొండాపూర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా పాల్గొని పచ్చదనం





పెంపొందించేందుకు ప్రజలకు సందేశం అందించారు. మున్సిపల్ చైర్మన్ గద్దం అన్యన్య, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్‌లతో కలిసి అధికారులు మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచితేనే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అటవీ శాఖ అధికారులు, శ్యామ్, పశు సంవర్ధక శాఖ అధికారి సదానందం, డి ఆర్ఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### కమీషనర్, ఆర్&ఆర్, ఇఱ్రిగేషన్ భూసేకరణ శివకుమార్

### జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై జిల్లా కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్షించిన కమిషనర్

**కోర్టు కేసులు మరియు సర్వే పనుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు**

**గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్ అండ్ ఆర్,ఇఱ్రిగేషన్ భూసేకరణ కమీషనర్ కె.శివకుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ,పరిహారం చెల్లింపుల పురోగతిపై ప్రాజెక్టుల వారిగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.సమీక్ష సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మున్నేరు–పాలేరు లింక్ కాలువతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు.భూసేకరణ, అటవీ అనుమతులు,పరిహారం చెల్లింపులు, పెండింగ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, అవార్డుల జారీ, చెల్లింపుల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్ణీత కమీషనర్ తెలిపారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్రమం తప్పకుండా పురోగతిని సమీక్షించాలని కమిషనర్ అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలో పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. జవహర్ లిఫ్ట్ ఇఱ్రిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 11 గ్రామాల్లో 193.15 ఎకరాల భూసేకరణ అవార్డ్ దశలో ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇఱ్రిగేషన్ ప్రాజెక్టు కు సంబంధించి 14వ ప్యాకేజి క్రింద 650.22 ఎకరాల భూ సేకరణ లో 623.02 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 15వ ప్యాకేజీకి సంబంధించి 198.13 ఎకరాల భూసేకరణ కు గాను అవార్డ్ పాస్ చేసి, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. ప్యాకేజి16 కు సంబంధించి 820.12 ఎకరాలకు గాను అవార్డ్ పాస్ చేసినట్లు, 796.13 ఎకరాలకు పరిహారం చెల్లింపులు పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మిగతా భూమికి పరిహారం ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నట్లు తెలిపారు. ప్యాకేజి 6, 2, 1 లకు సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇఱ్రిగేషన్ సిఈ లు ఎం. వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం,ఇఱ్రిగేషన్, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి**

**వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు**

**జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని,ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్,మండల



సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు.లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని,నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని,మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్,ఎస్.డి.సి.సదానందం,ఇఱ్రిగేషన్ సిఇ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ.శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ తొలగించాల్సిందే

చేశారు. రైతుల ఉసురు పోసుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త తరహా యూరియా పంపిణీ వ్యవస్థను తీసుకువచ్చిందని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. దుకాణాల్లో లేని యూరియా బస్తాలు యాప్ ద్వారా ఎలా రైతులకు అందుతాయని ప్రశ్నించారు. యాప్ వల్ల గ్రామాల్లో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అందుకే యూరియా యాప్ తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 'యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. రైతులకు తక్షణమే యూరియా



అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే యూరియా యాప్ తెచ్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేసే ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో రైతులకు ఎరువులు సకాలంలో పథకాలు అందించడంతోపాటు రైతు సంక్షేమం కోరిందని గుర్తు చేశారు.

# శంషాబాద్ జోనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వేముల రాఘవేందర్ ఏకగ్రీవ ఎన్నిక



రంగారెడ్డి జూన్ 18 (ప్రజా జ్యోతి):
శంషాబాద్ జోనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ కాంట్రాక్టర్ వేముల రాఘవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిహెచ్ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్



కార్యాలయంలో సీనియర్ నాయకులు హనుమాన్ సాగర్, సుంకరి సత్తయ్య ల ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. శంషాబాద్ జోన్ పరిధిలోకి వచ్చే నాలుగు ముఖ్యమైన సర్కిళ్లు — ఆదిబట్ల, బడంగ్‌పేట్, శంషాబాద్, జల్ పల్లి కాంట్రాక్టర్లందరూ ఏకతాటిపైకి వచ్చి, వేముల రాఘవేందర్ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా సమర్థిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేముల రాఘవేందర్ మాట్లాడుతూ "నాపై నమ్మకంతో శంషాబాద్ జోనల్ పరిధిలోని నాలుగు సర్కిళ్ల కాంట్రాక్టర్లు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటాను అని అన్నారు.అసోసియేషన్ బలోపేతానికి, సభ్యులందరి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణాధికారులు హనుమాన్ సాగర్, సుంకరి సత్తయ్య, ఆదిబట్ల, బడంగ్‌పేట్, శంషాబాద్, జల్పల్లి సర్కిళ్లకు చెందిన వందలాది మంది కాంట్రాక్టర్లు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### రామగుండం ఎరువులు

# మనకే కేటాయించాలి

విమర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూడా కేంద్రప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. ల్గ÷తు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం



చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభుత్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66,038 మంది రైతుల కుటుంబాలు రైతు బీమా పథకం ద్వారా లబ్ది పొందాయని మంత్రి తెలిపారు. ఆయా కుటుంబాల నామినీల ఖాతాల్లో మొత్తం రూ. 3301.90 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 2023 డిసెంబర్ నుంచి ఆ ఏడాది ముగిసే వరకు 20,090 కుటుంబాలకు రూ.1,004.50 కోట్లు, 2024 సంవత్సరంలో 25,861 కుటుంబాలకు రూ.1,293.05 కోట్లు బీమా సాయంగా అందించినట్లు వివరించారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేసుకున్నారని, వీరందరికీ వర్తించేలా ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియం రూ.1,359.56 కోట్లను ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందన్నారు. దీంతో 20,087 కుటుంబాలకు రూ.1004.35 కోట్లు బీమా సహాయంగా అంది, మరణించిన రైతు కుంటుబాలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. రైతు మరణంతో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారిని ఆర్థికంగా నిలదొక్కు కొనే విధంగా రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# 11శాతం ఫిట్‌మెంట్

పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): ఎంతటి వారైనా సరే వారి వ్యక్తిగత సమస్యలను పార్టీపై రుద్ద వద్దని నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేకుంటే రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని నేతలకు ఆయన సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరవుతారన్నారు. కామారెడ్డిలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు. షబ్బీర్ అలీకి నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆదివారం కమిటీ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించామన్నారు. అందుకు షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముందుగా షబ్బీర్ అలీ ఇచ్చిన ఫిర్యాదుపై క్రమశిక్షణ కమిటీ చర్చించిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తమ నిర్ణయం ప్రకటిస్తామని మల్లు రవి వెల్లడించారు. పార్టీ వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన క్రమశిక్షణ కమిటీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని నేతలకు ఎంపీ మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. పార్టీ క్రమశిక్షణ చైర్మన్, ఎంపీ మల్లు రవిని కలిసి అన్ని విషయాలు వివరించానని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. నోటీసులపై లిఖిత పూర్వక సమాధానం ఇచ్చానన్నారు. అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆయన్ని కోరినట్లు చెప్పారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967